
యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం..



2లో.. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 1, ఏప్రిల్ 2025 | 16 పేజీలు

# చత్తీస్‌గడ్‌లో మావోయిస్టు అగ్రనేత ఎన్‌కౌంటర్..



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : చత్తీస్‌గడ్‌లో సోమవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్లో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకురాలు మరణించినట్లు ఎస్పీ గౌరవ్‌రాయ్ వెల్లడించారు. దంతేవాడ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మహిళా మావోయిస్టు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు. చైతుది అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుతం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందినట్లుగా తెలిపారు.ఆమె 35ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారని, ఎల్ఎల్‌బి చదివిన తిరుపతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ, అటు మహిళా సంఘంలో పనిచేస్తూ అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అలిపిరి దాడి అనంతరం రేణుక అలియాస్ చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లినట్టు తెలిసింది.

అనంతరం ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డిని వివాహం చేసుకుందని ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరిని గా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ నంబర్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. 35ఏళ్ల క్రితంపార్టీలో వెల్లిన రేణుక తండ్రి సోమయ్య ఉపాధ్యాయుడిగా పనిచేసే పదవి విరమణ చేశారు. తనకు ఇద్దరు సోదరులు ఉన్నారని, ఒక సోదరుడు గుమ్మడి వెల్లి రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్‌గా కొనసాగుతున్నట్టు సమాచారం. మరొక సోదరుడు గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్ పూసండి ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో బిబిసి(తెలుగు)లో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమాచారం. గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పనిచేసే అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయినట్లు తెలిసింది.



2 లో..

## బాలలు...స్మార్ట్ ఫోన్ బానిసలు..!



2 లో..

స్మార్ట్ ఫోన్‌కు బానిసలు అవుతున్న చిన్నారులు

స్కూల్ నుంచి వచ్చిరాగానే ఫోన్‌లా కోసం వెతుకులాట

తిండిని వదిలేసి ఫోన్లతో కుస్తీ పడ్తున్న చిన్నారులు

సామాజిక మాద్యమాల్లో అప్‌డేట్స్ ఫోష్టింగ్స్

నెల్లికుదురు,మార్చి 31,ప్రభాతవార్త : నేటి ఆదునిక యుగంలో స్మార్టుఫోన్ అన్ని రంగాల్లో కీలకపాత్ర పోషిస్తుంది.స్మార్టు ఫోన్ లేనిదే రోజు గడువదంటే అతిశయోక్తిలేదు. లేచినప్పటి నుండి నిద్రకు ఉపక్రమించే వరకు పక్కన స్మార్టు ఫోన్ ఉండాల్పిందే, సగం పనులు దీనితోటే అవుతన్నాయంటే మాటలు కాదు. ఓ వైపు స్మార్టు ఫోన్‌తో ఎన్ని లాభాలున్నాయో..అంతకు అంతకు మించి సమస్యలు ఎదుర్కొంటున్నామనేది నిజం.ముఖ్యంగా పిలలపై ఫోన్ పెను ప్రభావం చూపుతుంది.

## అడవికి అగ్గి... వృక్ష సంపద బుగ్గి..



2 లో..

అటవీ అధికారుల నిరక్ష్యం...

పెను ప్రమాదంలో పర్యావరణం...

నిరక్ష్యాన్లికి నిలువుటద్దంలా... ఏటూరునాగారం అటవీ శాఖ కార్యాలయం...

కూత వేటు దూరంలో అడవిలో రాజుకున్న అగ్గి...

అధికారుల నిరక్ష్యంతో విలువైన వృక్ష సంపద బుగ్గి...

అటవీశాఖ అధికారులకి సమాచారం కోసం ప్రభాత వార్త ప్రయత్నం...

పొంతన లేని సమాధానాలు చెబుతున్న అటవీశాఖ సిబ్బంది...

ములుగు జిల్లా ప్రభాత వార్త : ఏటూరునాగారం అటవీశాఖ కార్యాలయానికి, ఐటీడీఏ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఏటూరునాగారం మణుగూరు ప్రధాన రహదారకి ఇరువైపులా ఉన్న అడవిలో విలువైన వృక్ష సంపద అగ్గిపాలవుతుంటే అటవీ శాఖ అధికారులు నిరక్ష ్యృప్ల నిద్రమత్తులో ఉన్నారు. ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే అటవీ శాఖ అధికారుల నిరక్ష్యంతో ఏటూరునాగారం కేంద్రంగా ఆడవితల్లి గుండెల్లో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్నాయి.ఏటూరు నాగారం అభయారణ్యం ప్రాంతంలో మంటలతో కొద్ది రోజులుగా అక్కడక్కడ చోటుచేసుకుంటున్న అగ్నిప్రమాదాలతో వన్యప్రాణుల మనగడ ప్రశ్నార్థకంగా మిగిలింది.మానవ నిరక్ష్యంతో అమూల్యమైన అటవీ సంపద బుగ్గిపాలు అవుతున్నదని పర్యావరణ ప్రేమికుల ఆవేదన ..



# చత్తీస్‌గడ్‌లో మావోయిస్టు అగ్రనేత ఎన్‌కౌంటర్..



మొదటిపేజీ తరువాయి

కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామం విప్లవాల ఖిల్లాగా పేరుంది. రేణుక మరణంతో కడవెండి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కడవెండి గ్రామం నుంచి రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాదులోని నాగారంలో ఉంటున్నట్టు సమాచారం తన మృతదేహాన్ని తీసుకురావడానికి వాళ్ల కుటుంబ సభ్యులతో కలిసి చత్తీస్‌ఘడ్‌కు వెళ్తున్నట్టు తెలిసింది. కాగా, రేణుక కుటుంబం ఆదర్శ బావాలు గల కుటుంబంగా పేరుండగా, వీరి మేనమామ సైతం రవి అజ్ఞాతంలో ఉన్నట్టు తెలుస్తుంది.

### మహిళా మావోయిస్టుగా రేణుక అరంగేట్రం..:

మహిళా మావోయిస్టుగా రేణుక 1996లో నక్సల్ సంస్థలో చేరి ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్‌జడ్‌సిఎం కృష్ణ తో కలిసి పనిచేసినట్లు, 2003లో డీవీసీఎం పదవికి పదోన్నతి పొందినట్లు తెలిసింది. 2006లో సౌత్ బస్తర్‌లో సీపీఎం దుల్లా దాదా అలియాస్ ఆనంద్‌తో కలిసి పనిచేసినట్లు తెలిసింది. 2005లో సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) శంకమురి అప్పారావు అలియాస్ రవితో వివాహం జరిగింది, అతను 2010 నల్లమల ఎన్ కౌంటర్ (ఆంధ్రప్రదేశ్)లో మరణించాడు. 2013లో మాడ్ ప్రాంతానికి వచ్చి ఎస్‌జడ్‌సీఎం రామన్నతో కలిసి పనిచేసినట్లు సమాచారం. 2020లో కరోనా కారణంగా రామన్న మరణించిన తర్వాత, డీకెఎస్‌జడ్‌సీఎం సెంట్రల్ రీజినల్ బ్యూరో (సీఆర్‌బి) ప్రెస్ టీం ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. నక్సల్ సంస్థ తరపున పత్రికా ప్రకటనలను జారీ చేసేది, ప్రభాత్, మహిళా మార్గం, అవామి జంగ్, పీపుల్స్ మార్చ్, పోడియారో పోల్లో, ఝుంకార్, సంఘర్షర్ మహిళా, పితురి, మిడంగూర్, భూమ్కల్ సందేశ్ వంటి వివిధ పత్రికలను ముద్రించి ప్రచురించేది. కాగా, ఆమె సోదరుడు ఎస్‌జడ్‌సీఎం జీవికె ప్రసాద్ అలియాస్ సుఖ్‌దేవ్ అలియాస్ గుడ్సా ఉసేండి 2014 సంవత్సరంలో తెలంగాణలో లొంగిపోయాడు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన రేణుక అలియాస్ భాను మృతదేహాన్ని ఇప్పుడు తీసుకవెళ్లడానికి దంతెవాడకు వెళ్లుతున్నట్లు సమాచారం.

# బాలలు...స్మార్ట్ ఫోన్ బానిసలు..!

మొదటిపేజీ తరువాయి

99% మంది చేతుల్లో స్మార్టుఫోన్ ఉంటుంది. స్మార్టు ఫోన్‌లు వచ్చాక జీవనశైలే మారిపోయింది. చిన్న పిల్లలు సౌతం అన్‌లైన్ గేములు, సరదాలు, ఆట, పాటలు వంటి వాటితో బిజిబిజిగా ఫోన్‌ను వద్దంటే చిన్న పిల్లలు మారాం చేస్తే స్థాయికి నేడు స్మార్టు ఫోన్‌ల పరిస్దితి నెలకొంది. చిన్న పిల్లలు ఈ ఫోన్ వలన అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారనేది కంటి నిపుణులైన డాక్టర్లు సైతం హెచ్చరిస్తున్నారు.

నేటి స్పీడ్‌యుగంలో స్మార్ట్‌ఫోన్‌లు రాజ్యమేలుతున్నాయి. చిన్న పిల్లల నుంచి ఆరవై ఏ ండ్ల వృద్ధుల వరకు అందరూ స్మార్ట్‌ఫోన్‌లకు బంధీలుగా మారుతున్నారు. విద్యార్థులు సైతం పాఠశాల నుంచి రావడం మొదలు ఫోన్ పట్టుకుని ఫేస్‌బుక్, ట్వీట్టర్‌తో పాటు వీడియోగేమ్స్ చూడడం అలవాటుగా మారింది. దీనితో సంబంధ బాందవ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు నిపుణులు చెప్తుతున్నారు. పోనుపోనూ ఇది చిన్నారులల్లో అశ్లీస్లతను చూడలనే వాంఛను పెంచుతుందని హెచ్చరిస్తున్నారు. విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లకు బంధీలవుతూ సమాజాన్ని మరిచిపోతున్నారు. అంతేకాకుండా విద్యా పై సైతం తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు చెబుతున్నారు. పాఠశాలలో సైతం స్మార్ట్ ఫోన్‌ల పేరుతో కంప్యూటర్లపైన్నే పాఠాలు చెప్పడంతో ఈ పరిస్థితి మరింత తీవ్రతరం అవుతున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### రోజుకు ఎక్కువ గంటలు స్మార్టుఫోన్ పైన్నే

5వ తరగతి ఆపైన చదువుతున్న విద్యార్థుల్లో 60శాతం మంది రోజుకు గంటకు పైగా స్మార్ట్ ఫోన్ విడియోగేమ్ వంటి వాటితో కాలక్షేపం చేస్తూన్నట్లు మానసిక వైద్యుల అంచన వారిలో 30శాతం మంది వాటికి భానిసలుగా మారినట్లు నిర్ధారిస్తున్నారు. కళాశాల విద్యార్థులు ఆయితే రోజుకు 3నుండి 5గంటల పాటు స్మార్ట్ ఫోన్‌తోనే మమేకం ఆవుతున్నట్లు చేప్తున్నారు, అలా స్మార్ట్ ఫోన్ విడియోగేమ్స్‌తో గడుపుతున్న వారిలో తీవ్రమైన మానసిక సమస్యలు తలెత్తడం తో పాటు సంబంద బందవ్యాలు దెబ్బతింటున్నట్లు చేప్తున్నారు.

### పెరుగుతున్న మానసిక సమస్యలు

8ఎళ్ళ వయసు నుంచి ఫేస్‌బూక్, యూటుబ్, ట్వీట్టర్, వాట్సప్, వంటి వాటికి భానిసలవుతున్నారు. ఫేస్‌బూక్ చూస్తూ తనలోతాను మాట్లాడుకోడం వంటివి చేస్తున్నట్లు చేప్తున్నారు. ఆంతేకాకుండా క్రోత్తగా వచ్చిన పబ్‌జి గేమ్‌తో పిల్లలు స్మార్ట్ పోన్‌ల మిదనే ఆదికంగా కాలయాపన చేస్తూన్నారు. క్రోత్త పాత లేకుండా ఇంటికి వచ్చిన బందువుల దగ్గర స్మార్ట్ ఫోన్ లాక్కోని గేమ్స్‌లో నిమగ్ణం అవుతున్నారు. 15 ఏండ్ల వయస్సు వారు సైతం ఆర్ధరాత్రి వరకు పేస్‌బుక్ చాటి ంగ్‌తో గడపడంతో ఆరోగ్య సమస్యలతో పాటు వివాహితుల్లో దంపతుల మద్య కలహాలు సైతం వస్తున్నట్లు, ఏది ఏమైనా తల్లితండ్రులు తమతమ చిన్న పిల్లలను స్మార్టుఫోన్లకు దూరంగా ఉంచాలని, రాత్రి చీకటిలో స్మార్టుఫోన్లు చూడడం కంటి సమస్యలకు కారణం అవుతున్నందున, స్మార్టు పోన్లను ఎంతవరకు ఉపయోగించుకోవాలో అంతే సమయం ఉపయోగించుకోవడం మంచిదని, మంచికోసం ఉపయోగించుకునే పోన్లతో శారీరక సమస్యలను కొని తెచ్చుకొవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం..

### కులగణన ద్వారా బలహీన వర్గాలకు రిజర్వేషన్

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**కాటారం, మార్చి 31, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో యువతీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు 80 శాతం సబ్సిడీతో రుణము ఆర్థిక సహాయం అందించేందుకు రాజీవ్ యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మంత్రి శ్రీధర్ బాబు స్వగృహం ధన్వాడ గ్రామంలో సోమవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ముస్లిం సోదరులకు మంత్రి శ్రీధర్ బాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో మైనార్టీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో దేశంలోనే మొదటిసారిగా కులగణన సర్వే చేసి బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బలహీన వర్గాల సంక్షేమం కోసం రిజర్వేషన్లు కల్పించామన్నారు. గత పది ఏళ్లలో బీసీ కార్పొరేషన్ నిర్వీర్యమైపోయిందని, ఎలాంటి నిధులు రాక సంక్షేమం కుంటుపడిందని శ్రీధర్ బాబు ఆరోపించారు. రాజీవ్ యువశక్తి ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ఏప్రిల్ నెల ఐదో తేదీలోపు దరఖాస్తులు తీసుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సబ్సిడీతో రుణాలు ఇవ్వనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఓన్న వంశ వర్ధన్ రావ్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, గంగారం మాజీ సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, రాజవీరు, గడ్డం కొమరయ్య, శంకరం పల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్, మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అడవికి అగ్గి... వృక్ష సంపద బుగ్గి...

మొదటిపేజీ తరువాయి

చెందుతున్నారు. అడవుల్లో నివసించే వన్యప్రాణులు కూడా అగ్నికి ఆహుతైపోతున్నాయి.

### విధుల నిర్వహణలో నిరక్ష్యప్పు ధోరణిలో అటవీశాఖ అధికార యంత్రాంగం...

అటవీశాఖ అధికారులకి నిరక్ష్యంల్ల ఎక్కువైందనే ఆరోపణలు వినపడుతున్నాయి. గడచిన కొన్ని రోజులుగా ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగుతున్నా... నష్ట నివారణ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలో అడవులు ఎంతో ప్రాముఖ్యత కలిగినవి. ఈ అడవుల్లో మంటలు నిర్మూలించడంలో అటవీ శాఖ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని

వన ప్రేమికులు అటవీశాఖ అధికారుల తీరును బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం రాగానే అడవుల్లో మంటలు చెలరేగడం పరిపాటిగా మారింది. ఈ దారుణాన్ని నివారించేలా అటవీ శాఖ అధికారులు ఎందుకు ముందస్తుగా యాక్షన్ ప్లాన్ చేసుకుని అడవులను కాపాడలేక పోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అడవిలో వంటలు చేసుకోవడం, బీడీ, సిగరెట్ కాల్చి ఆర్పక పోవడం, తునికాకు సేకరణకు వెళ్లే వ్యక్తులు నేలపై ఉన్న గడ్డి ఆకులకు నిప్పు పెట్టడంతో 90 శాతం పైగా ప్రమాదాలు జరుపుతున్నాయి.

### అటవీ శాఖ అధికారుల ప్రోత్బలంతోనే అడవికి నిప్పు...

వేసవిలో తునికాకు సేకరణ ముందస్తుగా, తునికాకు సేకరణ కోసం వచ్చే కాంట్రాక్టర్లు అటవీ శాఖ అధికారుల సహకారంతో ప్రూనింగ్ చేస్తారు.

వీరే ఫారెస్ట్ శాఖ అనుమతులతోనే అడవులలో పూలంగి చేసే కూలీలకు అగ్గిపెట్టెలు కొని ఇచ్చి అడవులను కాల్చాలని పరోక్షంగా కూడా అడవి శాఖ అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు అనేకం వినబడుతున్నాయి. అడవులను కాలబెడితే తునికాకు ఎక్కువగా వస్తుందని నమ్మకం. అందువల్ల అటవీశాఖ అధికారుల కనుసన్నల్లోనే అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయన్న పుకార్లు జిల్లా వ్యాప్తంగా షికారు చేస్తున్నాయి. కొందరు తునికాకు కాంట్రాక్టర్లు పెద్ద సైజులో నాణ్యమైన తునికాకు రావడానికి గ్రౌండ్ ఫైర్ పెడుతున్నారు. అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారిస్తూ అలా చేసిన కాంట్రాక్టర్లపై జరిమానా విధించాలి. కానీ ఈ విషయంలో అటవీ శాఖ అధికారులు నిరక్ష ్యంల్ల చేస్తున్నట్టు తెలుస్తోంది. ఏటూరునాగారం మండలంలోని వివిధ అడవి ప్రాంతాల్లో కొందరు కావాలనే అడవుల్లో పథకం ప్రకారం నిప్పు పెడుతున్నట్లు అనుమానాలు ఉన్నాయి.

### పొంతన లేని సమాధానాలు చెబుతున్న బీట్ ఆఫీసర్...

సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతం నుండే ఏటూరునాగారం, మణుగూరు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అడవిలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగితున్నాయి. అటుగా ప్రయాణించే ప్రయాణికులు అడవి నుండి వచ్చే దట్టమైన పొగతో ఊపిరి పీల్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఘటనపై ప్రభాత వార్త పలుమార్లు చరవాణిలో అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయగా ఎవరు స్పందించలేదు. ఆఖరు ప్రయత్నంగా ఏటూరు నాగారం బీట్ ఆఫీసర్ కి సమాచారం తెలియజేయగా తాను లీవ్ లో ఉన్నానని, తమ కిందిస్థాయి సిబ్బందిని పంపించామని సమాధానం చెప్పారు. అందుకు సంబంధించిన జిపిఎస్ కోఆర్డినేషన్ ఫొటోస్ పంపించమని అడుగుగా సరైన సమాధానం ఆ అధికారి తెలుపలేదు.

ఏది ఏమైనా అడవులు కాలకుండా అటవీ శాఖ అధికారులు ముందస్తుగానే పకడ్బందీ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అడవుల్లో మంటలు చోటు చేసుకోకుండా, అడవులు నాశనం కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధ్యులైన అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏటూరునాగారం మండల ప్రజలు కోరుతున్నారు.







## కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిర్ర మల్లయ్య గారిని హాస్పిటల్ లో పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.

రాయపర్తి ప్రభాతవార్త మార్చి 31

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య గారికి హనుమకొండ లోని ముత్యం హాస్పిటల్ లో కిడ్నీ స్టోన్ ఆపరేషన్ జరుగగా, వారిని పరామర్శించి, వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచిరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి ,మైలారం గ్రామపార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఎల్లారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు మండల ముఖ్య నాయకులు: ఊళ్ళేగుల యాదగిరి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఊళ్ళేగుల నర్సయ్య, బిరం వెంకట రేడ్డి, చెవ్వ కాసినాదం, పాల్గొన్నారు.



## రేషన్ షాపుల్లో సన్నబియ్యం నేటి నుంచి పంపిణీ

### అక్రమాలకు చెక్ పడుతుందని భావిస్తున్న ప్రభుత్వం

(పరకాల ప్రభాత వార్త)

పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యంతో భోజనం చేస్తారు. వర్షాకాలంలో కొనుగోలు చేసిన సన్న వడ్లను సీఎంఆర్ కింద మిల్లులకు ఇచ్చిన సర్కార్.. అందులో దాదాపు సగం బియ్యాన్ని ఇప్పటికే జిల్లాస్థాయి గోదాములకు తరలించింది. ఏప్రిల్ కోటాకు సంబంధించి ఇప్పటికే ఎంఎల్ఎస్ పాయింట్లకు, అక్కడి నుంచి రేషన్ షాపులకు సన్నబియ్యం సరఫరా మొదలైంది. కాగా, పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించేందుకు కిలోకు రూ. 40 వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.. ఏప్రిల్ 1తేదీ నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. దీంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యంతో భోజనం చేస్తారు. ఈ పథకం కింద రేషన్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తారు. డీలర్ల బ్లాక్ మార్కెట్ కు చెక్: ఇన్నేళ్లుగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా వినియోగదారులు, రేషన్ డీలర్లు బ్లాక్ మార్కెట్ కు తరలించే విధానానికి ఇకపై చెక్ పడుతుందని అధికారులు భావిస్తున్నారు. దొడ్డు బియ్యం తినేందుకు ఇష్టపడని వారు ఎక్కువ మంది బియ్యాన్ని మధ్యవర్తులకు అమ్మేవారు. వినియోగదారులు తీసుకోకుండా రేషన్ షాపుల్లో మిగిలిన బియ్యాన్ని కూడా డీలర్లు పక్కదారి పట్టిస్తారనే ఆరోపణలు ఉండేవి... వాటిని ఒక్కచోటకు చేర్చి కోళ్ల దాణ, బీర్ ఫ్యాక్టరీలకు ముడిసరుకుగా బియ్యాన్ని ఉపయోగించేవారు. ఇప్పుడు సన్నబియ్యం పంపిణీ కావడంతో కార్డుదారులే వాటిని తీసేందుకు ఆసక్తి చూపిస్తారని, దీనివల్ల పేదలకు తినే బియ్యం ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశం కూడా నెరవేరుతుందని భావిస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

### ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

### ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు

పరకాల మార్చి 31 (ప్రభాత వార్త)

ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే ఈద్‌ఉల్‌త్ఫర్ (రంజాన్) వేడుకలను సోమవారం పరకాల డివిజన్ వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం 8గంటల నుంచి ప్రారంభమైన ప్రత్యేక పార్థనల సందండి 11గంటల వరకు కొనసాగింది. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా కొత్త దుస్తులు ధరించి, వేలాది సంఖ్యలో ముస్లిం సోదరులు రంజాన్ వేడకుల్లో ఆనందోత్సహాల మధ్య పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల కోసం తరలివచ్చిన ముస్లింలు పట్టణంలోని హుజురాబాద్ రోడ్డు ఈద్గా కిటకిటలాడింది. ఇక్కడికి చేరుకున్న ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు ముగిసిన అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్‌ముబారక్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దామెర మండలంలోని ఒగ్లాపూర్ దర్గాలో రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి ప్రసంగించారు. ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార, వాణిజ్య సంస్థలకు చెందిన ప్రముఖులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, స్వచ్ఛంధ సంస్థలు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టనంలోని ఈద్గా, మసీదులలో ఈద్‌ఉల్‌పీతర్ ప్రత్యేక నమాజు నిర్వహించారు. అలాగే గ్రామాల్లోని ప్రార్థన స్థలాల్లో సైతం నమాజు కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో ప్రార్థనా మందిరాలున్న ప్రాంతాలన్నీ సందడిని సంతరించుకున్నాయి. ముస్లింలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాటు చేయగా, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రార్థన ప్రాంతాల మీదుగా వాహన రాకపోకలను నియంత్రించి ఇతర దారుల గుండా దారి మళ్ళింపు చర్యలు చేపట్టారు. కాగా, నెలరోజులపాటు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లింలు రంజాన్ వేడుకల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తానికి రంజాన్ సందర్భంగా నెలరోజుల పాటు పట్టణంలో నెలకొని ఉన్న సందడి సోమవారం నాటి ఈద్ ఉల్‌పీతర్ వేడుకతో ముగిసింది.



## సీఎం రేవంత్ రెడ్డి సామాజిక విప్లవకారుడు

### బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్

పరకాల మార్చి 31 (ప్రభాత వార్త)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక విప్లవకారుడని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ రజాక్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం యువత అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లను పూర్తిగా విస్మరించడంతో నిరుద్యోగ యువకులు, స్వయం ఉపాధి పతకాలు అందక ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారునికి రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దానికి సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయ్యిందన్నారు. నిరుద్యోగులు ఏప్రిల్ 5 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుల పరిశీలన లబ్దిదారుల ఎంపిక ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం దాదాపు 800 కోట్ల రూపాయలను మైనార్టీ కార్పొరేషన్ కు కేటాయించినందుకు గర్వంగా ఉందని, ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంబంధించిన కార్పొరేషన్లు పేదరిక నిర్మూలన ఉపాధి కల్పన స్వయం ఉపాధి కొరకు చేయూత అన్ని రంగాల్లో ఆర్థిక సాయం చేయడమే కార్పొరేషన్ ఆశయం అని ఆయన అన్నారు. నాలుగు కార్పొరేషన్లకు సంబంధించి గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. నామమాత్రపు చైర్మన్ లను కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి 9 ఏళ్ల తర్వాత ఎలక్షన్ల తరుణంలో అరకొరగా నిధులు ఇచ్చిందని గత ప్రభుత్వంలో కార్పొరేషన్లు ఉత్సాహ విగ్రహాల ఉండేవని ఎద్దేవా చేశారు.



## నేరాలు-దారుణాలు

## బాటసారుల దాహార్తిని తీర్చడమే మా లక్ష్యం

### గందె సత్యానందం ఉదయలక్ష్మి

పరకాల మార్చి 31 (ప్రభాత వార్త)

బాటసారుల దాహార్తిని తీర్చడమే తమ లక్ష్యమనిగందె సీతారాములు కంపెనీ యజమాని గందె సత్యానందం ఉదయలక్ష్మి తెలిపారు. ఆదివారం పట్టణంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గందె సత్యానందం ఉదయలక్ష్మి దంపతులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... వేసవి కాలంలో దారిన వెళ్లే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు శిరీష మాట్లాడుతూ.. వికలాంగులు వృద్ధులు దారిన వెళ్లే బాటసారులు ఎండాకాలంలో మంచినీటి కోసం ఎవ్వరు ఇబ్బంది పడకూడదని ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతీ రోజు చల్లని మంచినీటిని అందిస్తామని తెలిపారు. ఇలాంటి ప్రజా సేవా కార్యక్రమాలు మా కుటుంబం నుండి మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు.



## 4న మెగా జాబ్ మేళా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల మార్చి 31 (ప్రభాత వార్త)

పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈనెల 4న మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్ లో ఈ నెల 4న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం సంబంధిత అధికారులతో కలిసి లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్ మేళా నిర్వహించే పరిసర ప్రాంతాలను పరిశీలించి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేసి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హతా జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు



ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనందోత్సహాల మధ్య రంజాన్ పండుగ.

శాయంపేట ,మార్చి 31 (ప్రభాతవార్త)

ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే ఈద్‌ఉల్‌త్ఫర్ (రంజాన్) వేడుకలను సోమవారం మండలంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా కొత్త దుస్తులు ధరించి, ముస్లిం సోదరులు రంజాన్ వేడకుల్లో ఆనందోత్సహాల మధ్య పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఉండే మసీదుల వద్దకు చేరుకున్న ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు ముగిసిన అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం






## సంఘం సర్వతో ముఖాభివృద్ధికి నిరంతర కృషి

**- చైర్మన్ ఇప్ప మొండయ్య**

*మల్హర్ రావు, మార్చి 31, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల సర్వసభ్య సమావేశం సంఘ కార్యాలయం నందు సోమవారం సంఘ అధ్యక్షులు ఇప్ప మొండయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ రాబోయే రోజులలో సంఘం ద్వారా రైతులకు మరియు సంఘ సభ్యులకు ఎల్పిజి గ్యాస్ సేవలను అందించుటకు మరియు జన ఔషధీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు, కామన్ సర్వీస్ సెంటర్ సేవలను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని అదేవిధంగా సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ లో భాగంగా మండలంలో కొయ్యూరు గ్రామంలో నూతన సంఘాన్ని ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలను సంబంధిత అధికారులకు పంపించడం జరిగినదని మరియు సంఘం ద్వారా రైతులకు బంగారు ఆభరణాల మీద రుణాలు ఇచ్చుటకు ప్రతిపాదనలు తయారు చేయడం జరిగినదని, సంఘం ద్వారా మండలంలోని రైతులకు ఎరువులు సరఫరా చేయుటకు కొన్ని గ్రామాలలో క్లస్టర్ పాయింట్లు ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. సర్వసభ్య సమావేశం నందు సీఈవో సంతోష్ కుమార్ సంఘ వార్షిక నివేదిక మరియు జమా ఖర్చులను మహాజనసభలో చదివి వినిపించడం జరిగినది. సంఘం వైస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు, డైరెక్టర్లు వొన్న తిరుపతిరావు ,సుంకు రామన్న ,శ్రీమతి పొట్ల రాజమ్మ, సంగెం రమేష్ బానోత్ సర్వనాయక్ ,కో ఆప్షన్ మెంబర్స్ ఎడ్ల నారాయణ మెరుగు రాజయ్య మేకల రాజయ్య, సంఘ సభ్యులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిచర్ల కు నాలుగు బోరు బావులు మంజూరు


*మల్హర్ రావు, మార్చి 31, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో నెలకొన్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా గ్రామానికి నాలుగు బోరు బావులు మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు. సోమవారం గ్రామంలోని పెద్దమ్మ గుడి ప్రాంగణంలో సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య చేతుల మీదుగా బోరుబావిని తవ్వడం ప్రారంభించారు. అదేవిధంగా మిగిలిన మూడింటిని రేగడిపల్లి, గొర్లపల్లె, ఎర్రగట్టు చింత వద్ద ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు కుంట సదానందం, తాడిచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య, ఆకుల శీను, మేనం సతీష్, రావుల ఆంజనేయులు, బొంతల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

*కాటారం, మార్చి 31, ప్రభాతవార్త*



కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఎంపీటీసీ బోడ మమత తండ్రి, భీమని సత్తక్క , అద్దూరి రాజేశ్వరి, కోరుకొప్పుల సమ్మక్క కుటుంబ సభ్యులను ఆదివారంరాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, భూపెల్లి రాజు, చీర్ల తిరుపతి రెడ్డి, ఉన్నారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

*కాటారం, మార్చి 31, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించుకున్నారు సమీపంలోని ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకుడు పాల్గొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పలువురు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ..రంజాన్ ముస్లింలకు పవిత్ర మాసం అని అన్నారు. ఇస్లాం మతంలోని 12 నెలల్లో తొమ్మిదో నెల పేరే రంజాన్ అని తెలిపారు. ఈ పండుగనే ఈదుల్‌ఫితర్గా వ్యవహరిస్తారని తెలిపారు. ఇస్లాం ధర్మంలో ప్రధానంగా ఐదు సిద్ధాంతాలున్నాయని అన్నారు. ఈమాన్ లేదా తౌహీద్ (అల్లా ఒక్కడే అని విశ్వసించడం), నమాజ్ (ప్రతి రోజూ ఐదు పూటలా నమాజ్ చేయడం), రోజా (రంజాన్ నెలంతా ఉపవాసం ఉండడం), జకాత్ (సంపాదనలో రెండున్నర శాతం దానం చేయడం), హజ్ (పవిత్ర మక్కా, మదీనా సందర్శించడం) అన్నారు. ఐదు సిద్ధాంతాల్లో మూడోది (రోజా) ప్రస్తుత మాసంలో నెరవేరుతుందన్నారు.

## పుల్లూరి నాగేశ్వర్ కు రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం

*కాటారం, మార్చి 31, ప్రభాతవార్త*



కాటారం వాసి, కవి, రచయిత, గాయకులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాటారంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో శిక్షకులుగా పనిచేస్తున్న కవి, రచయిత, గాయకులు పుల్లూరి నాగేశ్వర్ కి శ్రీ వివేకానంద సేవ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారు సంగీత సాహిత్య ఆధ్యాత్మిక రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారం 2025 ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ పంక్షన్ హాల్ జరిగిన ఉగాది పురస్కార వేడుకల్లో ప్రధానం చేయడం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు వారిని అభినందించడం జరిగిందని తెలిపారు. ఈ సత్ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఎస్ ఎస్ ఆర్ విద్యాసంస్థలు ఓరుగల్లు అధినేత నాయినేని సంపత్ రావు , చలనచిత్ర హాస్య నటుడు ఆర్ ఎస్ నందా, శ్రీ వివేకానంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత, తెలుగు అధ్యాపకులు కొలుగూరి సంజీవరావు, సాహితీ మిత్రులు, ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని, పురస్కారం అందించిన నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు అవార్డు గ్రహీత పుల్లూరి నాగేశ్వర్ తెలియజేశారు.

## ఇసుక, బొగ్గు లారీలతో ఇబ్బంది పడుతున్నాం

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు రాజుపేట గ్రామస్తుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి31 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామస్తులు సోమవారం కలిశారు. ప్రతిరోజు ఇసుక, బొగ్గు లారీలు సుమారు 700వరకు గ్రామం మీదుగా వచ్చివెళుతుండడంతో దుమ్మూధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాజుపేట గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, రాజుపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయు విద్యార్థులపై లాఠీచార్జి హేయమైన చర్య

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :*



హెచ్‌సీయు భూముల వేలాన్ని ఆపివేయాలని, వెంటనే ఆ భూములను యూనివర్సిటీ యాజమాన్యానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద నిరసన తెలియజేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు మాట్లాడుతూ" కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీలపై కక్ష కట్టిందని, వాటి భూములను కాజేసి తన అనుయాయులకు అప్పగించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారన్నారు. ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఏ విధంగా ఉంటుందో తనచర్యల ద్వారా రేవంత్‌రెడ్డి చూపిస్తున్నాడన్నారు. కేవలం చంద్రబాబు కోసమే హెచ్‌సీయు భూములను వేలంవేయడం రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు యూనివర్సిటీ పట్ల ఒక తెలియని అనుభూతి ఉంటుంది కనుక తమ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం వేలం వేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల పైన పోలీసులు అత్యుత్సాహంతో లాఠీ చార్జీ చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. గతంలో విద్యార్థులు,మేధావులు,విద్యావేత్తలు వ్యతిరేకించినా అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హై కోర్టు నిర్మాణం పేరిట 100 ఎకరాలు లాక్కున్నారని, ఇప్పుడు డెవలప్మెంట్ పేరుతో 400 ఎకరాల హెచ్‌సీయు భూములు దొబ్బడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఎంతో ప్రతిష్ఠాత్మకమైన హెచ్‌సీయు అగ్రికల్చర్ యూనివర్సిటీల పైనే కన్నేసిన రేవంత్ రెడ్డి,వీగి నిర్ణయాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం మిగతా యూనివర్సిటీల పై కూడా కన్నేసిందని విద్యార్థులు మేల్కొని ఉద్యమాలకు సిద్ధం కావాలని, లేకపోతే యూనివర్సిటీలకు మనుగడ ఉండదన్నారు. ప్రభుత్వం వెంటనే వేలాన్ని నిలిపి వేసి హెచ్‌సీయు కి అప్పగించాలని లేకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తీవ్రంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు మేరుగు.సాయి కుమార్, యూనివర్సిటీ ఇంచార్జ్ నిమ్మల రాజేష్, రాష్ట్ర నాయకులు అంబాల కిరణ్, డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్ ప్రశాంత్, పూజ, శివ, సాయి ప్రియ, అభి, ఫణీంద్ర, చంద్రశేఖర్, జగత్ కృష్ణ, విష్ణువర్ధన్, వంశీ, జానకిరాం, మహేష్,హరివరణ్,నవీన్,ప్రశాంత్ రఘు చందర్, గణేష్,తరుణ్, జశ్వంత్ నవీన్ కుమార్,యశ్వంత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమండలంలో జైబాపు, జైభీం, జైసంవిధాన్ నిర్వహించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి31 :*

ప్రతి మండలంలో జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్‌పార్టీ ముఖ్యకార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలకు హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని ఒత్తిడిచేస్తూ కాంగ్రెస్‌పెద్దలు జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించినట్లు ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల అనుసారం అన్ని మండలాల్లో జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానించి రాజ్యాంగాన్ని ఎలా కించపరుస్తూ వస్తుందో ప్రజలకు తెలిపేందుకు అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడేందుకు ప్రతి గ్రామం, పట్టణంలో ఐక్యత, సమాజిక న్యాయం సందేశంతో పాదయాత్ర చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 31*

మనిషిలోని ద్వేష భావాన్ని, ఆధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్‌నేడు రాయపర్తి మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొని,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,శుభాకాంక్షలు తెలిపి గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు!!వర్ధన్నపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్ మరియు మండల నాయకులు ఎస్కే రఫీక్ లు ఇచ్చిన కుటుంబ ఆథిత్య విందులో పాల్గొన్నారు,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,పూల మాల లు,శాలువాతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూపవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి,ఈరోజు పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రేడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం,ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు,ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామ్రాస్యం వెలువరిస్తూ ఉంటాయాన్ని,తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు, ఝాన్సి రెడ్డి గారి వెం బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మైనారిటీ సోదరులు, స్థానిక నాయకులు తదితరులు



# అడ్డుకునే వారి కబ్జాలో నాలుగో జంక్షన్ !

### ఆ ఇరుకు జంక్షన్ విస్తరణ ఎప్పుడో ?

### రోడ్డు దాటాలన్న అవస్థ

*(పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో నాలుగో జంక్షన్ నిర్మాణానికి గ్రహణం పట్టినట్లే నా అని జనం చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో అనేక విమర్శలు చేస్తున్నారు. కాగా పరకాల పట్టణ సుందరీకరణలో భాగంగా రహదారుల్లోని ప్రధాన ప్రాంతాలను గుర్తించి ఎంపిక చేశారు. ఒకటి అంబేద్కర్ సెంటర్ ( పరకాల భూపాలపల్లి హన్మకొండ హుజురాబాద్) వద్ద జంక్షన్, అలాగే పరకాల హుజురాబాద్ మొగుళ్లపల్లి కూడలి వద్ద జంక్షన్, మూడోది పరకాల విలీన గ్రామమైన రాజపేట వద్ద జంక్షన్, నాలుగోది బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద నిర్మాణం చేయాలని సంకల్పించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే బి ఆర్ ఎస్ హయాంలో మూడు జంక్షన్ లు పూర్తి అయ్యాయి. ఆనాటి నుంచి నాలుగో జంక్షన్ కు గ్రహణం ఏర్పడింది. ఎందుకంటే జంక్షన్ చెంత అప్పటి అధికార పార్టీకి చెందిన వారి భవనాలు ఉండడం గమనార్హం. ఎలాగైనా జంక్షన్ పనులు నిలిపివేయాలని పావులు కదిపి సఫలీకృతులయ్యారు. అయితే అనుహ్యంగా ప్రభుత్వం మారడంతో వారంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ నిర్మాణం జరుగుతోందని జడుపుతో ఆ పార్టీ నాయకులతో కుమ్మక్కై అడ్డుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలే బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద రహదారి ఇరుకుగా ఉంటుంది. నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో రోడ్డు దాటాలన్నా అవస్థలు పడాల్సిన దుస్థితి. అసలు ప్రథమంగా ఏర్పాటు చేయాల్సిన జంక్షన్ బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్. అలాంటిది ఇప్పటికీ నిర్మాణం చేపట్టకపోవడం విడ్డూరమని పలువురు విమర్శిస్తున్నారు. ఒకవైపు హుజురాబాద్ రూటు లో దర్గా ఉంటుంది. అదే దర్గాకు వెల్లంపల్లి రోడ్డు ఉంటుంది. దర్గా ప్రహరీ గోడ ఆనుకొని అడ్డాలు ఏర్పాటు చేసుకొని వాటిని అద్దెకు ఇచ్చుకుని దర్జాగా జీవిస్తున్నారు. ఆ చౌరస్తా సెంటర్ లోనే ఈద్గా మసీదు వద్ద ముస్లింల జెండా గద్దె ఉంటుంది. ఇక్కడ కూడా ఇరుకు రోడ్డు పైనే చిరు వ్యాపారాలు వేలల్లో నిర్వహిస్తుంటారు. ఈ సెంటర్ వద్దనే లోకల్ ,హన్మకొండ ఆటోలకు అడ్డ. ఈ ప్రాంతంలో ఒక్క వాహనం ఆగితే వెనుక 100 వాహనాలు నిలిచిపోతాయి. దాంతో జనం అనేక అవస్థలకు గురికావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కసారి ప్రమాదం, వ్యాధిగ్రస్తులను తీసుకు వెళ్లే 108 అంబులెన్స్ కూడా ఆ వాహనాల మధ్యలో నిచ్చిపోవాల్సిన పరిస్థితి ఉంటుంది. అర్హత లేని వాహనదారులకు అవగాహన లేక అంబులెన్స్ కు దారి ఇవ్వకపోవడం గమనార్హమని స్థానికులు విమర్శిస్తున్నారు.



# తక్షణమే రేవంత్ రెడ్డి పై దేశద్రోహం కేసు పెట్టాలి.

**ఆకలికి తన భూ దాహానికి విశ్వవిద్యాలయాలు కూడా బలికాక తప్పడం లేదు.**

**గుడి జోలికి బడి జోలికి వెళ్లినోడు పొడుగెళ్లినట్టు చరిత్రలో లేదు.**

**నెమళ్ళ హింస విషయంలో, సెంట్రల్ యూనివర్శిటీ భూముల అక్రమ అంశం లో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి.**

**ప్రధాని కావాలని కలలు కంటున్న రాహుల్ గాంధీ తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.**

*మార్చి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

రాహుల్ గాంధీ కి విశ్వవిద్యాలయాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, దేశం పట్ల జాతీయ పక్షి పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా, దేశభక్తి ఉన్నా రేవంత్ రెడ్డిని తక్షణమే సిఎం గా తొలగించాలి అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు సర్వేలు చేసి, కన్నేసి పెట్టిన భూములను ఇప్పుడు సిఎం కాగానే కాజేస్తున్నాడు.హెచ్ సీ యు లో గతంలో ఫుట్ బాల్ ఆడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అదే భూములనే కతం పట్టిస్తున్నాడు అని విమర్శించారు.సాక్షాత్తు జాతీయ పక్షే, జాతి సంపద అయిన యూనివర్శిటీ భూముల దోపిడీకి అడ్డం నిలిచి కాపాడే ప్రయత్నం చేస్తుంది.కానీ, ఆ నెమళ్లను సైతం రేవంత్ రెడ్డి తమ బోల్డోజర్ల కింద తొక్కి కిరాతకంగా హత్య చేస్తున్నట్టు అనుమానంగా ఉంది.తన భూ దాహం వల్ల ఉన్న ఊరులో చీకొట్టించుకున్నా సిగ్గు రాకపోతే ఇంకేం లాభం. ఇప్పుడు పిల్లలు చదువుకునే యూనివర్శిటీ భూముల మీద పడ్డాడు.విద్యా వ్యవస్థను ఉద్ధరిస్తా అని ఉద్దేర ముచ్చట్లు చెప్పి, రేపు అన్ని విద్యాలయాలను అమ్మేసే కుట్రకు తెర లేపాడు.అందులో భాగంగానే ఉస్మానియా యూనివర్శిటీలో రోజుకో దొంగ సర్క్యులర్ జారీ చేస్తూ, ప్రశ్నించే వాళ్ళకు స్థానం లేకుండా చెయ్యాలని చూస్తున్నాడు.ఇప్పుడు గుట్టుచప్పుడు కాకుండా హెచ్ సీ యు భూములను అమ్మేసే పన్నాగం పన్నుతున్నారు.సిగ్గులేదా జీడిగింజ అని అంటే నల్లగా ఉన్నా నాకేం సిగ్గు అన్నట్టు, సాక్షాత్తు ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి, రియల్ ఎస్టేట్ బిజినెస్ మెన్ గా వ్యవహరిస్తున్నాడు. ఇది దేశ భవిష్యత్ కు సంబంధించిన విషయం, విశ్వవిద్యాలయాలు దేశ భవిష్యత్ నిర్మాణ కర్మాగారాలు. మేధావులను బుద్ధిజీవులను తయారు చేసి దేశానికి అందించే గొప్ప సంస్కార కేంద్రాలు విశ్వవిద్యాలయాలు. అలాంటి విద్యాలయాల జోలికి పోయి తన పతనం తానే కొనితెచ్చుకుంటున్నాడు.రాహుల్ గాంధీ దీనిపై తక్షణమే స్పందించాలి. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా ఎమర్జెన్సీ పాలన తేవడమే మీ లక్ష్యమా చెప్పాలి.130 కోట్ల భారతీయుల ఆత్మ గౌరవ ప్రతీక ఆయిన జాతీయ పక్షి నెమలిని చంపడం దారుణం. రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి. తక్షణమే రాజీనామా చెయ్యాలి.భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి భారత జాతీయ ఔన్నత్యాన్ని, భారత దేశ సమగ్రతను కాపాడుతానని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి సాక్షాత్తు 130 కోట్ల ప్రజల ఆత్మగౌరవ ప్రతికైన జాతీయ పక్షి నెమలిని అత్యంత క్రూరంగా అర్ధరాత్రిలు అధికారికంగా హత్యలు చేయడం అత్యంత పాశవికం. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యం. సమైక్య పాలనలో సైతం, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో లేని నిర్బంధాలను కేవలం 15 నెలల పాలనలో ఉస్మానియాలో విద్యార్థి సంఘాలు అడుగుపెట్టకూడదని సభలు సమావేశాలకు అనుమతి తప్పనిసరి అని ఎమర్జెన్సీని పోలిన నిబంధనలు తీసుకొచ్చారు.తెలంగాణ యూనివర్శిటీ భూముల దోపిడీ, నెమళ్ళ హత్య విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సీనియర్ ఐపీఎస్ అధికారి, సిట్టింగ్ జడ్జి తో స్వతంత్ర్య విచారణ జరిపించాలి అని అన్నారు.భారత దేశానికి ప్రధాని కావాలని కళలు కంటున్న రాహుల్ గాంధీ జాతీయ పక్షి హింస విషయంలో, యూనివర్శిటీ భూముల అంశంలో స్పందించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల



# హన్మకొండ వార్త

## ఉగాది కానుకగా సన్న బియ్యం ప్రారంభం.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*శాయంపేట,మార్చి 31, (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రేషన్ డీలర్ సింగరకొండ రమేష్ గుప్తకు షాపు నెం.19 వద్ద ఉగాది కానుకగా సన్న బియ్యం పంపిణీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్రరేఖకు దిగువనఉన్న పేదలకు ఆహార భద్రత కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ అమలులోకి తెచ్చిందని అన్నారు.దొడ్డు బియ్యం తినేందుకు ప్రజలు అనాసక్తత కనపరచడంతో పాటు దళారులకు అమ్ముకోవడం వలన పక్కదారి పడుతున్నాయని పేర్కొన్నారు. వీటన్నింటిని అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకానికి నిర్ణయం తీసుకుందని తెలిపారు. అర్హులందరికి నూతన రేషన్ కార్డులు అందజేస్తామని సూచించారు.అనంతరం 32 మంది సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.10,63,500 ల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ,శాయంపేట ఎమ్మార్వో కె. సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### హెచ్ సి యు విద్యార్థులపై లాఠి చార్జి అక్రమ అరెస్టులు చేసి కేసులు మోపడం అ ప్రజాస్వామీకం

*మార్చి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

సోమవారం పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను పి డి ఎస్ యు నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ భారతదేశం గర్వించే విధంగా ఎంతోమంది మేధావులను అందించినట్టి వంటి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాల భూమిని అమ్మకానికి వేలం వెయ్యడం అంటే యూనివర్సిటీల పతనాన్ని కోరుకున్నట్టే అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా వేలం వేస్తుంటే భూములను రక్షి ంచుకోవడానికి హెచ్ సి యు విద్యార్థులు శాంతియుతంగా పోరాటం చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తూ పోలీస్ బలగాలతో అమ్మాయిలని కూడ చూడకుండా వారిపై లాఠీ చార్జీలు చేస్తూ ఇష్టమున్నట్టు వ్యవహరిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ఏడో గ్యారంటీ కింద ఇచ్చిన ప్రజాస్వామ్యం హామీ సిగ్గుపడే విధంగా ఉందని, విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసి వారిపై కేసు మోపుతున్నారని అన్నారు. యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనను తక్షణమే విరమించుకొని అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేసి వారిపై మోపిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు దశలవారీగా ఉద్యమాలను చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు .



# నాగభూషణం భౌతిక కాయానికి నివాళులర్పించిన ముంజాల



**ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :** కిల వరంగల్ కు చెందిన ఉద్యమ నాయకుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు పూర్వ తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ పూర్వ నాయకుడు అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న పూర్వ పి డి ఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ కిల వరంగల్ కు వెళ్లి అంత్యక్రియలో పాల్గొని పెద్దోజు నాగభూషణం భౌతికకాయంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన పి డి ఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పూర్వ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ పూర్వ పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి పెండెం రాజేందర్ గార్ల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ అంత్యక్రియలో ముఖ్యఅతిథిగా న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్వీ గారు న్యూ డెమోక్రసీ ఉమ్మడి జిల్లా నాయకులు కోటన్న అధ్యక్షతన అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది. ఇందులో ముఖ్య అతిథులుగా న్యూ డెమోక్రసీ కేంద్రకం కమిటీ సభ్యులు ఎస్వీ తో పాటుగా పూర్వ పిడిఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ అరుణోదయ కళాకారుడు పాల్ ఐ ఎఫ్ టి యు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దయాకర్ అన్న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడినారు రిటర్మెంట్ ఉపాధ్యాయుడు పెద్దోజు నాగభూషణం అంత్యక్రియలో పాల్గొని మాట్లాడిన పూర్వ పి డి ఎస్ యు ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నాగభూషణం సార్ విద్యార్థి ఉద్యమం ఏ విధంగా నడపాలో పిడిఎస్ యు విద్యార్థులకు శిక్షణ ఇచ్చేవారు అని ముంజల అన్నారు. ఉపాధ్యాయుడు అయి ఉండి మేధావిగా చంద్ర పుల్లారెడ్డి వారసునిగా విప్లవ సంస్థలకు సహకరించిన మహా మేధావి నాగభూషణం సార్ అని ముంజల అన్నారు. వృద్ధప్యంలో ఉన్నా కూడా ఆరోగ్యం సహకరించ కున్న విప్లవ బావ జలంతో పేద ప్రజల కోసం మార్పు కోసం భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి పెద్దోజు నాగభూషణం సార్ అని ముంజల అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు విప్లవ కెరీటం కన్ను మూసినది అని ముంజల అన్నారు. తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్సిరెడ్డి వారసునిగా పని చేసినారు. నాగభూషణం అంత్యక్రియలకు టిపిటిఎఫ్ రాష్ట్ర వ్యవస్థకు అధ్యక్షులు నర్సిరెడ్డి కూడా ముఖ్యఅతిథిగా రావడం జరిగింది గతంలో పౌర హక్కుల సంఘం నాయకులు కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ బుర్ర రాములు తో కలిసి కూడా ఉద్యమంలో పనిచేసిన చరిత్ర పెద్దోజు నాగభూషణం సార్ కు ఉన్నది. ఉద్యమాలకు సలహాలు సూచనలు శిక్షణ తరగతులు ఇచ్చేవారని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. పెద్దోజ్ నాగభూషణం మరణం ఉమ్మడి జిల్లాకు తీరనిలోటని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు.

# ములుగు రామాలయంలో ఉగాది కవి సమ్మేళనం



**ములుగు, మార్చి 31, ప్రభాత వార్త :** జాతీయ సాహిత్య పరిషత్, ములుగు జిల్లా రామప్ప సాహితీ సమితి ములుగు సంయుక్తంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం అత్యంత వైభవోపేతంగా స్థానిక రామాలయం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. కొండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం గౌరవ అధ్యక్షులుగా సముద్రాల శ్రీనివాసాచారి, సలహాదారులు దుర్గం సూరయ్య,రామప్ప సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి హమీద్ హాజరయ్యారు. కొండ్లె శ్రీనివాస్ మాట్లాడుతూ, పరదేశుల ఆంగ్ల సంవత్సర వ్యామోహాన్ని విడనాడి మన ఈ కొత్త సంవత్సరం ఉగాది పండుగ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా ప్రకృతిలో మార్పు, షడ్రుచుల సమ్మేళనంతో కష్టం, సుఖం, బాధ, ఆనందం, సంతోషాలు అన్ని కలగలిపిన మన భారతీయ సంస్కృతి చాలా గొప్పది అన్నారు.అదేవిధంగా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస చారి మాట్లాడుతూ, మనం తెలుగు వారము కొత్త సంవత్సరం నూతన సంవత్సరం ఉగాది పండుగ ఈ విశ్వా వసు నామ సంవత్సరం సందర్భంగా అందరు సుఖసంతోషాలతో అష్టయిశ్వర్యాలతో చల్లగా ఉండాలి అని ఆశీర్వదిస్తూ, పంచాంగ శ్రవణమ్ వివరించి, అందరు మన దేశ సంస్కృతి ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు పండితులు తమ తమ కవిత్వాలను చదివి వినిపించారు. అందరూ కూడా నూతన సంవత్సరం ఉగాది పండుగ యొక్క విశిష్టత సంస్కృతి సాంప్రదాయాలను విశ్లేషించి చదివారు. కార్యక్రమం లో అనంతరం శ్రీ చక్రవర్తుల కేశవాచారి ( దాతలుగా) వారి అమ్మగారైన సుశీలమ్మ గారి జ్ఞాపకార్థం కవులను శాలువాలు జ్ఞాపికలతో సత్కరించారు.కవి సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కార్యక్రమం నిర్వాహకులు ధన్యవాదములు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఇంకా ఆర్. ఎస్.ఎస్. భూపాలపల్లి, ములుగు జిల్లాసహ కార్యవాహ ముక్కు సుబ్బారెడ్డి , మహర్షి విద్యా సంస్థ ల కరెస్పాండంట్ పిచ్చిరెడ్డి ,ప్రముఖ కవులు బైకని రాజు, కొత్తపల్లి పోషన్న, వేములపల్లి కుమారస్వామి,ముడుంబై ప్రవీణ్, చల్లగురుగుల రాజు వర్ధన్ ,చుంచు రమేష్ సూరం అనిల్, లెనిన్ పోతు రాజశేఖర్, ములుగు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# ఉప్పు ఆగమ్మ ముదిరాజ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన మెపా తెలంగాణ.

### ముదిరాజుల కష్టకాలంలో మెపా అండగా ఉంటుంది

### మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

**ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :** మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్ పల్లి గ్రామనికి చెందిన ఉప్పు ఆగమ్మ ముదిరాజ్ గత సంవత్సరం మరణించడం జరిగింది.మెపా కమిటీ ఉప్పు మొగిలి సమాచార నిమిత్తం, మెపా ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ ఆధ్వర్యం లో.... మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నంరాజు ముదిరాజ్ ల హాజరై ఉప్పు ఆగమ్మ ముదిరాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆగమ్మ కుమారుడు చిన్న మల్లయ్య, మనవళ్లు మొగిలి,రవి సది, మహేందర్ ముదిరాజ్ లను ఓదార్చిన అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ.. ఉప్పు ఆగమ్మ ముదిరాజ్ సంఘం బలోపేతం కోసం, జాతి అభివృద్ధి కోసం కృషి చేసేవారని ఆమె మృతి తీరని లోటని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ముదిరాజ్ కుటుంబానికి కష్ట కాలంలో మెపా అండదండగా ఉంటుందని అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ .. విద్యా ఉద్యోగ సాధికారత కోసం ముదిరాజ్ పిల్లలు చదివించాలని జాతి ఐక్యత కోసం పాటుపడాలని అన్నారు. ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ... జిల్లాలో ఎక్కడ ఏ ఆపద కలిగిన మెపా అండదండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నంరాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు, జిల్లా నాయకులు బొజ్జ సిద్ధార్థ,ఆగమ్మ కుమారుడు చిన్న మల్లమ్య నవళ్లు ఉప్పు మొగిలిమహేందర్,సది,రవి,ముని మనువలు: అజయ్, కన్నయ్య, నిషాల్, మణిదీప్,మహమ్మద్ గౌస్ పల్లి ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు అల్లం రామచందర్,గ్రామ ముదిరాజ్ పెద్దలు :మంద రాజ్ కుమార్,నర్రా రవిశంకర్, మంద రవి లతో పాటు కుటుంబ సభ్యులు, ముదిరాజ్ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.






# భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ

### పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు

### రంజాన్ పండుగ సందర్భంగా పోలీసుల బందోబస్తు



**వెంకటాపూర్, మార్చి 31, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో రంజాన్ పండుగ ను ముస్లిం మైనార్టీ సోదరులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కులాలకు మతాలకు అతీతంగా పలువురు ముస్లిం సోదరులకు, పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా లక్షీ మ్రదేవిపేట గ్రామ పంచాయతీ సమీపంలో మదీనా మజీద్ లక్షీ మ్రదేవి పేటలో రంజాన్ పండుగ ఘనంగా జరుపుకున్నారు. కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ అందరితో కలిసి తెలంగాణ స్టేట్ మైనార్టీ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ సర్వర్ అహ్మద్ తదితర ముస్లింలు అలా బలైలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ ఎస్సై సతీష్ కుమార్ ,ఎస్సై 2 చంద్రశేఖర్ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించగా మసీదులో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. మదీనా మజీద్ మోలానా (మత గురువు) మొహమ్మద్ అనీష్ రజ్వి, ముస్లిం సోదరులు మహమ్మద్ సాదిక్, సయ్యద్ ఖాసిం, పఠాన్ హుసేన్ ఖాన్, యాకూబ్ పాషా, సోహెల్ బాబా,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాలో నల్లబ్యాడ్జీలతో ముస్లింల నిరసన

### ...ప్రత్యేక ప్రార్థనలు



**చింతపల్లి,31మార్చి,ప్రభాతవార్త:** వక్ఫ్‌బోర్డు చట్ట సవరణబిల్లుకు వ్యతిరేకంగా చింతపల్లి మండల కేంద్రంలోని ముస్లిం పర్సనల్ లా బోర్డు నేతృత్వంలో సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గావద్ద ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ,మౌనంగా నిరసనలు తెలిపారు.అనంతరం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ మైనార్టీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు.ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనార్టీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆయన ఆంధోళన వ్యక్తం చేశారు.ఈ నిర్ణయాన్ని పున: పరిశీలించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వక్ఫ్‌బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది.దీనిని ముస్లిం సమాజం,వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే తిరోగమన చర్యగా పేర్కొంది.ఈ బిల్లు వక్ఫ్‌బోర్డు స్వయం ప్రతిపత్తిని నాశనం చేస్తుందని,వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని బోర్డు వాదించింది.ఈ నిరసన తెలంగాణలోని మైనార్టీ వర్గాల నుంచి ప్రతిపాదిత సవరణలపై కొనసాగుతున్న ఆంధోళనలు ,వ్యతిరేకతను హైలెట్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,ముస్లిం మైనార్టీ కమిటి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు జతర సౌకర్యాలపై కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆరా

*మంగపేట మార్చి31, ప్రభాత వార్త*

మంగపేట మండలం లోని శ్రీ హేమచల లక్ష్మి నరసింహా స్వామి వారిని దేవస్థానం కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకొని మే నెలలో రానున్న కల్యాణ మహోత్సవం కు కావాల్సిన వసతులు తెలుసుకోని భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని ఆలయ ప్రధాన అర్చకులు శేఖర్ అయ్యకి శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య,జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య,జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సంబశివారెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్, జిల్లా కార్యదర్శి పూజారి సమ్మయ్య,మండల ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద



మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదయతుల్లా,సింగల్ విండో డైరెక్టర్ గంటా సునీత రామారావు, సీనియర్ నాయకులు సున్నం ఆనందం, వెంగల బుచ్చిరెడ్డి, గంగినేని శేషగిరి,తుమ్మల ముఖర్జీ, బోనుగు హనుమంతరావు, గడ్డం చిరంజీవి, ఎర్రంగారి సురేష్,నిమ్మల రాంబాబు, లక్ష్మన్, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాటాపురంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపు**

**తాడ్వాయి మండల ప్రసిడెంట్ బొల్లదేవందర్ సూచనలు**



**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి31)** ముస్లింల పవిత్ర పండుగైన రంజాన్ పర్వదినం పురస్కరించుకుని తాడ్వాయి కాంగ్రేసు పార్టీనాయకులు కాటా పురం సందర్శించారు. మంత్రిసీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అద్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ సూచనల మేరకు. సోమవారం ఈరోజున తాడ్వాయి మండలం , కాటాపూర్ గ్రామంలో నీ రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులను మర్యాద పూర్వకంగా కలిసి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం మహమ్మద్ రహిమాన్ నివాసం లో మరియు మజ్జు నివాసం లో రంజాన్ సందర్భంగా విందులో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సామరస్యానికి సహృద్ధ సర్వమానవ సమానత్వానికి కరుణకు దాతృత్వానికి , ప్రతీక రంజాన్ అనికొనియాడారు.ప్రేమ, కరుణ, ఐకమత్యం అనే సందేశాల సారం.. సేవాతత్పరత, ఆధ్యాత్మికతలు వెల్లివిరిసింది ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం, అద్వితీయుడైన అల్లాహ్ కరుణా కటాక్షాలు అందరి పైనా ఉండాలని ప్రార్థిస్తూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కాటాపురంలోని ముస్లీం ల ఇండ్లలో అంగసంగ వైభవంగా పండుగ జరిగింది.కాటాపురం సమీపంలోని పెద్దచెరువు వద్ద ముస్లీం లంతా ప్రార్థన చేశారు భక్తిశ్రద్ధలతో అల్లాను ప్రార్థించారు. ప్రతీ ఏటా ఇక్కడ గుట్టరాళ్లపై ప్రార్థన చేయడం పూర్వకాలం నుంచి ఆనవాయితి వస్తుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంకిడి నరసింహస్వామి , బడే రాంబాబు మాజీ సర్పంచ్ , సీనియర్ నాయకులు పల్నాటి సత్యం , రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తురుక వీరబాబు , కోర్సు రామారావు కల్తి నారా యణ , మాజీ సర్పంచ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు మర్రి నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మేడారం దేవతల దర్శనం ఎంతో గొప్పతనం

**కుటుంబ సమేతంగా మొక్కు లు సమర్పన,**

**పోలీస్ చీఫ్ సెక్యురీటి ఆపీసర్ సన్మానించిన పూజారులు.**



**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి31)** మేడారాన్ని పోలీసు చీఫ్ సెక్యురిటి ఆపీసర్ సందర్శించారు. డోలివాయిద్యాలతో పూజారులు, ఎండొమెంట్ అధికారులు ఘనస్వాగతం పలికారు. సమ్మక్కసారలమ్మ దేవతలను దర్శించు కుని మొక్కులు సమర్పించారు. అమ్మవార్లకు పోలీసు ఆపీసర్ చీరె,సారె పసుపు, కుంకుమలు సమర్పించుకున్నారు. పూజారులు ఆపీసర్ పుట్టదేవి దాస్ ను శాలువతో సన్మానించారు.కుటుంబసబ్యులకు దేవతల ప్రసాదాన్ని అందించారు. ఈసందర్భంగా పోలీసు ఆపీసర్లు మాట్లాడుతు మహజాతర అనంతరమే తల్లులను తనివీతీర దర్శించు కుని మొక్కులు సమర్చించు కోవచ్చన్నారు. నిండుజాతరకు విధుల నిర్వహనకు వస్తుంటాము. అంతహడా ఉడి ఉంటుందన్నారు ఇప్పుడైతె ప్రశాంతంగా కుటుంబంతో పిల్లాపాపలు దేవతల దర్శనం చేయవచ్చని ఆపీసర్లు తెలిపారు. గడసిన అయిదేండ్లకు ఇప్పటికి మేడకరం మారింది. ఇంకా అభివృద్ది చేందాలని కోరుతున్నట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించు కోవడం ఎంతో పుణ్యమని అన్నారు అమ్మల దీవెనలు చల్లని చూపు ఉండాలని కోరారు. ఇంట్లో జెంట్ అధికారులు, స్తానిక పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. మేడారం మహజాతరలో విధులు నిర్వహించడం ఎంతొగొప్పతన మన్నారు. ప్రతీశాఖక అధికారి ఇక్కడపనిచేసిన అనుభవం ఉంటుందన్నారు.తెలంగాణ సెక్రేటియట్ ఆపీసర్ కూన ఆనందరావు,సెంట్రల్ ఫీజర్ ఆపిసర్ నిజామాబాద్ ,పూజారులు సిద్దబోయిన స్వామి, వెంకటేష్, ఇంటలీజెంట్ అధికారి రామారావు, మండల యూత్ ప్రసిడెంట్ కోడిసతీష్ కుమార్, మహిళలు,,ఎండొమెంట్ సిబ్బంది మధు, బాలకృష్ణ, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

## పసరలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



పసర గుండ్ల వాగు సమీపంలో 163 వ జాతీయ రహదారి పక్కన ఉన్న ఈద్గాల పవిత్ర రంజాన్ పర్వదినాన్ని, ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.పసర, గోవిందరావు పేట, చల్వాయి గ్రామాలలో పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ తన సిబ్బంది తో కలిసి ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పసర గుండ్ల వాగు సమీపం లో 163 జాతీయ రహదారి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాద కరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు

## బిసి రిజర్వేషన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి

**...రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ**



**...ఢిల్లికి బయలుదేరిన ఆనగంటి కృష్ణ బృందం**

**మునుగోడు,31మార్చి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ శాసన సభలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలనే డిమాండ్‌తో ఢిల్లీలో ఏప్రిల్ 2న చేపట్టబోయే ధర్నాకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ బృందం ఢిల్లీకి బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలన్నారు.ఈ కార్య క్రమంలో బిసి సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ సోషల్ కన్వీనర్ సురిగే నరసింహ, చెరుకుపల్లి వెంకటయ్య,బాసరాజు యాదగిరి, గోసుకొండ శంకర్,చెరకు సైదులు,మాదగోని మల్లయ్య,చెరకు శంకర్,గోసుకొండ మల్లేష్, బత్తుల నాగరాజు,నాతి రాము,కొండూరు మల్లిఖార్జున్,చికిలమెట్ల నరసింహ, గోస్కొండ కృష్ణయ్య,నాగరాజు,సైదులు,లింగస్వామి ,పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుక

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)

నర్సంపేట మాధన్నపేట రోడ్డు ఈద్గా స్థలంలో సోమవారం రంజాన్ నమాజ్ జరుపుకున్నారు. ఈ నమాజును జామీ మజీద్ ఇమామ్ మహబూబ్ చదివించి అనంతరం పండుగ ప్రాముఖ్యతను తెలియపరిచారు. నమాజ్ అనంతరం తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ మాట్లాడుతూ భారత దేశ ముస్లింలు రంజాన్ మాసంలోనే పవిత్ర గ్రంథం ఖురాన్ ఆవిర్భవించడం జరిగిందన్నారు. 30రోజుల కఠోర ఉపవాస దీక్షలు పాటించి ప్రతిరోజు ప్రత్యేక తరాబి నమాజు పాటించి అనంతరం జకాత్ ఫిత్రాలు మరియు హదీయాలు డబ్బు రూపాన పేదలకు అనాధలకు వితంతువులకు దానం చేస్తారు. ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ ప్రత్యేక నమాజుకై ఈద్గాకు మండల స్థాయి ముస్లింలందరూ చదువుతారని అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలింగనం చేస్తూ కుల మతాల అతీతంగా శుభాకాంక్షలు తెలుపుతూ అనంతరం ముస్లిం ఖబరుస్థానకు వెళ్లి చనిపోయిన బంధువులకు కబురస్థాన్లో ఉన్న సమాధులపై పూలతో ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖ నాయకులు తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్,



జామి మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ నబీ, మహమ్మద్ హబీబ్, మహమ్మద్ అయుబ్ మీర్జా, మసుద్ అలీబేగ్, మహ్మద్ రబ్బాని, మహమ్మద్ ఆఫీస్ ఇర్ఫాన్, మహమ్మద్ అన్వర్ సయ్యద్, జావేద్. ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో....: రంజాన్ పర్వదిన వేడుకలు మండలంలో సోమవారం భక్తి శ్రద్ధలతో జరిగాయి. 41 రోజుల పాటు కొనసాగిన ఉపవాస దీక్షలు నెలవంక కనిపించడంతో ముగించారు. పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట, ఉప్పరపల్లి, జల్లి, తిమ్మరాయినిపహాడ్, అమీనాబాద్ తదితర గ్రామాల్లోని మజీద్‌లలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత సామరస్యానికి ప్రతీకగా పేరుగాంచిన రంజాన్ పర్వదినం రోజు ముస్లింలు పిల్లాపాపలతో వేడుకలు జరుపుకున్నారు. అలాగే స్థానిక మజీద్‌లో ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి. అయాం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇందులో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. రఫి, ఎం.ఎ. గఫర్, స్థానికులు బషీర్, వలీ, అంకూస్, యాకుబ్, అక్రమ్, జావిద్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....: మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ వేడుకలు ముస్లింసోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని మజీద్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఈద్గా సమీపంలో ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. ముస్లిం మతపెద్ద మోల్‌సాబ్, ఎండి. రషీద్ మహ్మద్ ప్రవక్త కురాన్‌లో సూచించిన దైవ వాక్యాలను ప్రవచనాలను తెలియజేస్తూ శాంతికి ప్రతిరూపం రంజాన్ వేడుకలు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ముస్లింలు తదితరులు పాల్గొనగా హిందు ముస్లింలు ఒకరి నొకరు అలాయ్‌బలాయ్ చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలను, తెలుగు సంవత్సరాది ఉగాది కొత్తసాలుకు సంబంధించిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.

# విద్యార్థుల అరెస్టులను ఖండించండి

## - పీడీఎస్‌యు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం కు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం భూముల వేలాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం హెచ్.సి.యు క్యాంపస్ లోకి అక్రమంగా ప్రవేశించిన జేసీబీలను అడ్డుకొని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం ,పోలీసులు లాఠీఛార్జ్ కి పాల్పడటమే కాకుండా, హాస్టల్స్ లోకి చొరబడి అక్రమంగా అరెస్టులు చేయడం హేయమైన చర్య అని, అరెస్ట్ చేసిన పి.డి.ఎస్.యు. హెచ్.సి.యు. అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి భీమ్ సేన్ లతో పాటు ,వివిధ విద్యార్థి సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో పి.డి.ఎస్.యు. ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం వరంగల్ గ్రేటర్ అధ్యక్షులు వినయ్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా బి.



నరసింహారావు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూనివర్సిటీ భూములను పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అప్పగించాలనే దుర్మార్గ పూరిత చర్యలకు పాల్పడుతున్నది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను, ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములను కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీల ఉనికి ప్రమాదకరంగా మారునుంది. ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితులను గ్రహించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో పరిశోధనలకు,ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు, యూనివర్సిటీ ఉనికికి ప్రమాదకరమని భావించి న్యాయబద్ధంగా, శాంతియుతంగా భూముల రక్షణ కోసం గత వారం రోజులుగా పోరాటాలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి, లాఠీ చార్జ్ కు పాల్పడుటమే కాకుండా, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టులను పి.డి.యస్.యు. తీవ్రంగా ఖండిస్తుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం, ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు స్పందించాలని కోరుతున్నాము. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేసే ఆలోచనలను ఉపసంహరించుకోవాలని, లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

గూడూరు, మార్చి 31, ప్రభాతవార్త

మండలంలో ముస్లిం సోదర కుటుంబాలు సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు రంజాన్ మాసంలో పవిత్ర ఉపవాస దీక్షలు కొనసాగించిన అనంతరం ఈనెల 30 రాత్రి నెలపొడుపు దర్శనమివ్వడంతో ఉపవాస దీక్షలు విరమించి సోమవారం రంజాన్ పండుగ జరుపుకున్నారు. ఈమేరకు గూడూరులోని పాకాలవాగు ఒడ్డున ఉన్న ఈద్గా వద్దకు మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ముస్లిం సోదరులు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చిన్నా పెద్ద అంతా కలిసి ఆలింగనాలతో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆ తర్వాత బంధు మిత్రులతో తమ ఇళ్లల్లో సేమియాలు సేవించారు. ఇరుగుపొరుగువారికి కూడా సేమియాలు అందజేసి ఆనందం పంచుకున్నారు.



# రాజీవ్ యువ వికాస్ పథకం గడువును పెంచాలి

## దళిత సంఘం అధ్యక్షులు మారపల్లి సుధాకర్

శాయంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలని మండల దళిత సంఘం అధ్యక్షులు మారపల్లి సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగ యువతకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణలో భాగంగా అర్హత సర్టిఫికెట్లను జతపరిచే క్రమంలో కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు తీసుకునేందుకు యువత తహసీల్దార్ కార్యాలయంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నా రు. దీనికారణంగా యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడం లేదని, గడువు పెంచి అర్హులైన నిరుద్యోగులకు ఈ పథకం వర్తించేలా చూడాలని సంబంధిత ఉన్నతాధికారులకు మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.

# గ్రూప్ I కి ఎంపికైన హనుమకొండవాసి తోట సోని

మార్చి 31, ప్రభాతవార్త బాలసముద్రం :



హనుమకొండ టైలర్ స్ట్రీట్ కి చెందిన తోట దామోదర్, జ్యోతి దంపతుల కూతురు తోట సోనీ గ్రూప్ 1. అధికారిగా ఎంపిక అయింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన గ్రూప్ 1, జనరల్ ర్యాంకుల జాబితాలో తోటసోనికి రాష్ట్రస్థాయిలో 203 వ ర్యాంకు మల్టీ జోన్ స్థాయిలో 93 ర్యాంకు సాధించింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రతిష్టాత్మకమైన ఢిల్లీలోని జే ఎన్ యూ లో పి జి పూర్తి చేసింది. అప్పటినుండి సివిల్స్ ప్రిపరేషన్ లో తెలంగాణలో టీ జి పీఎస్సీ గ్రూప్స్ కి కూడా ప్రిపేర్ అయ్యింది. ఈ క్రమంలో గ్రూప్ 4 లో ఉద్యోగం సాధించి ప్రస్తుతం శాయంపేట ఎం జె సి లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్2 లో కూడా జోనల్ స్థాయిలో 3 వ ర్యాంకులో గ్రూప్ 3 లో ఉద్యోగ అర్హత సాధించింది. టైలర్ స్ట్రీట్లో చిన్న బియ్యం వ్యాపారం షాపు నిర్వహిస్తున్న తోట దామోదర్ జ్యోతి ల కూతురు గా మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చినప్పటికీ తోట సోని గ్రూప్ 1 అధికారిగా ఎంపికై జిల్లాలో ఉత్తమ ర్యాంకు రాష్ట్ర స్థాయిలో 203 వ ర్యాంకు సాధించిన తోట సోనుని పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి 5 లక్షల ఎల్ ఓ సి అందజేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

మార్చి 31, ప్రభాత వార్త బాలసముద్రం :



ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, రెడ్డి కాలనీకి చెందిన ఎం డి నజీం అహ్మద్ కుమారుడు ఆదిల్ అహ్మద్ కు వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం హన్మకొండ, కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అనుమతి పత్రంను అంద జేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎంపీ డా. కడి యం కావ్యకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలోను బాలుడి పరిస్థితిని చూసి చలించిన ఎంపీ డా.కడియం కావ్య కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు.

## పన్ను వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

### నగర మేయర్ గుండు సుధారాణి పన్ను చెల్లింపు కేంద్రాలలో క్షేత్ర స్థాయి సందర్శ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ పన్ను వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పరిధి లోని సుబేదారి నక్కలగుట్ట ప్రాంతాలలో గల మీ సేవా కేంద్రాలను మేయర్ ఆకస్మికం గా సందర్శించి కొనసాగుతున్న పన్ను వసూళ్లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పన్నులు చెల్లించ దానికి వచ్చే వారికి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పన్ను చెల్లింపు దారులు పన్ను పై 90!! వడ్డీ రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ రోజు పన్ను చెల్లింపు లకు చివరి రోజు అని అన్ని సామాజిక ఆర్థిక చెల్లింపు ప్లాట్ ఫాం ల ద్వారా పన్నులు చెల్లించే అవకాశం ఉందని వాటి ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చని అన్నారు.అనంతరం పన్నులు స్వీకరించే తీరును మేయర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ జి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకలలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ పాల్గొన్నారు. మట్టేవాడ. ఎల్బీనగర్, ఖిలా వరంగల్, ఈద్గాల్లో ముస్లింల సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ గారు ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికి



మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లిం అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ ద్వారా ఇప్పటివరకు రూ. 94 కోట్ల ఆదాయం

### వరంగల్ మేయర్ గుండు సుధారాణి

### 14 వేల పాట్ల క్రమబద్ధీకరపట్టణ ప్రణాళిక అధికారులను అభినందించిన మేయర్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

25 శాతం రిబేట్ తో ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ స్కిం ద్వారా సమారు 14 వేల పాట్ల ను క్రమబద్ధీకరించి ఇప్పటివరకు బల్దియా దాదాపు రూ 94 కోట్ల ఆదాయం సేకరించిందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నివృత్తి కౌంటర్ ను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి సోమవారం ఆకస్మికంగా సందర్శించిఎల్ఆర్ఎస్ కు సంబంధించి ప్రజల సందేహాలను పరిష్కరిస్తున్న తీరును పరిశీలించి, నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, పట్టణ ప్రణాళికా, బల్దియా అధికారులు, మెప్మా ఆర్ పి లు, సిబ్బంది సమష్టిగా సెలవు రోజుల్లోనూ కృషి చేసి ఈ లక్ష్యాన్ని సాధించడం పట్ల మేయర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సోమవారం 25!! రిబేట్ తో అనధికార ప్లాట్ల క్రమబద్ధీకరణకు సోమవారం చివరి రోజు అయినందున రంజాన్ పండుగ సెలవు ఉన్నప్పటికీ బల్దియా వ్యాప్తంగా పది కౌంటర్లను నిర్వహిస్తూ ప్రజల సందేహాలు నివృత్తి చేయడం వల్ల 94 కొట్ల రూపాయలు సేకరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## బోయినపల్లి అమృతమ్మ మృతి భాదకరం....

### పార్థివ దేహానికి పూలమాల వేసిన పిసిసి సభ్యులు బొమ్మన పల్లి అశోక రెడ్డి..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయినపల్లి రత్నాకర్ రావు తల్లి బోయినపల్లి అమృతమ్మ వయస్సు 100సం"మృతి చెందగా వారి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి వారితోపాటు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్ పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి గ్రామ శాఖ శీలం అనిల్ కుమార్ ఇంద్ర నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ కడారి సురేందర్ మాటూరి సారయ్య డాక్టర్ మధుకర్ దామెర గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కడారి సుధీర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## క్లీన్ గ్రీన్లో సూరారం గ్రామం మొదటిస్థానం

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని సూరారం గ్రామ పంచాయితీనీ సంబంధిత అధికారుల మేరకు సుచాన ప్రాయంగా డ్రైనేజీ రోడ్లు శుభ్రత పాటిస్తున్నమని అలాగే ప్రజలకు మంచినీటి సౌకర్యాల కు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని గ్రామ కార్యదర్శి కె స్వప్న అన్నారు వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పొడి చెత్త తడిచేత్త వేరు వేరుగా ఏర్పాటు చేసి గ్రామపంచాయితీ సిబ్బంది ట్రాక్టర్ రిక్షాలో వేసి సహకరించాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామస్థులు పాటించి ఎక్కడ బడితే అక్కడ చెత్త వేసినట్లు ఐతే అధికారుల చూసనల తో జరిమాన విధిస్తామని ప్రజలు గ్రామ అభివృద్ధికోసం సహకరించాలని ఈసందర్భంగా వారు అన్నారు.....



# వరంగల్ వార్త

## హనుమకొండ ఈద్గాని సందర్శించిన

*సిపివరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త*

రంజాన్ పర్వదిగాని పురస్కరించుకొని హనుమకొండ బొక్కలగడ్డ



ఈద్గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్బంగా ఈద్గా వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు రంజాన్ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవాల్సి న చర్యలు సీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ వెంట హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్ సతీష్, సీతా రెడ్డి వున్నారు.

## యునివర్శిటీ భూములను వేలం వేయడం వెంటనే ఆపాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

*మార్చి 31. ప్రభాత వార్త బాలసముద్రం :*

సోమవారం కాకతీయ యూనివర్సిటీ రెండో గేటు వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపాలని, సెంట్రల్ యూనివర్సిటీవిద్యార్థులపై పోలీసుల లాఠీచార్జి నిరశిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ భూములను వేలం వేస్తూ కార్పొరేటు సంస్థలకు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతలా వ్యవహరించద్దని, నిరసన తెలిపే హక్కును నొక్కి పడేసే ప్రయత్నం చేస్తుందని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్యంలో హక్కులను కాల రాయడమే అన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సి న ప్రభుత్వం, అలా చేయకుండా యూనివర్సిటీ భూములను అమ్మే ప్రయత్నం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3నెలల్లోనే రాజేంద్రనగర్ లో ఉన్న అగ్రికల్చర్ యూనివర్సిటీ భూమిని హైకోర్టు కోసం కేటాయించారు.ప్రభుత్వ భూమి ఎక్కడ లేదా విశ్వ విద్యాలయాలకు కేటాయించిన చోటే ఉందా అని అన్నారు. ప్రభుత్వ భూములను పెద్ద పెద్ద కార్పొరేట్ లకు అప్పనంగా అప్పచెప్తూ విజ్ఞాన వంతులను తీర్చిదిద్దాల్సి న విద్యాలయాల భూములపై ప్రభుత్వం కన్ను పడిందని, భవిష్యత్తు విద్యార్థుల కోసం ఉపయోగపడే విశ్వవిద్యాలయాల భూమిని వేలం వేయకుండా ఆపాలని,జేసీబీ లను వెనక్కి పంపాలని శాంతియూత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, డివైఎఫ్ఐ నాయకులు వేలు సన్నీ, రమణారెడ్డి, రమేష్, శ్రీకాంత్, చంటి పాల్గొన్నారు.



## జనగామ వార్త



# జిల్లా వ్యాప్తంగా ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

*జనగామ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో రంజాన్‌పండుగను ముస్లింసోదరులు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల అనంతరం సోమవారం ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అలై బలైలతో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా రంజాన్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని గీతానగర్‌లోని ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాకు అధికారులు, మతపెద్దలు, ప్రజాప్రతినిధులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గీతానగర్ లోని ఖబరస్థాన్ వద్ద ఈద్గా ప్రార్థన మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్



బాషా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ నితిన్ చేతన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, టి.ఎం.జి.ఓ. అధ్యక్షులు ఖాజా పాషా జిల్లా కలెక్టర్‌కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఎండి.షకీల్ షా బాబ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో రంజాన్‌పండుగ సందర్భంగా జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులోగల ఈద్గాలో ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ ఎదురుగా గల కబ్రాస్థాన్‌లో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ చేతన్ నితిన్, సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐలు చెన్నకేశవులు, రాజేష్‌కుమార్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లింగాల నరసింహారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం

*చిల్పూర్, మార్చి 31 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు లింగాల నరసింహారెడ్డి ఇటీవల మరణించడంతో ఇబ్రహీంపూర్ లోని వారి నివాసం లో నిర్వహించిన దశ దిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నరసింహ రెడ్డి లాంటి నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్‌పార్టీకి తీరనిలోటని అన్నారు. ఎన్నోఏళ్లుగా ప్రజలకు సేవచేస్తూ, గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. వ్యక్తిగతంగా అత్యంత సన్నిహితుడైన నరసింహారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్నీ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

*తరిగొప్పుల, మార్చి 31 ప్రభాతవార్త :*



పవిత్రతకు ప్రతీక, త్యాగాలకు, భక్తికి, సేవా భావానికి, మత సామరస్యానికి చక్కటి నిర్వచనంగా నిలిచే రంజాన్ పండగ పర్వదినాన్ని తరిగొప్పుల మండలంలోని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో పండుగ శుభాకాంక్షలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మతపెద్ద మహమ్మద్ షర్బుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని స్థానిక మసీదు, ఈద్గాలను చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసి, నెలరోజుల ఉపవాస దీక్షలను విరమించి, ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త చూపించిన సన్మార్గంలో నడవాలని సెలవిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి.యాకూబ్, బాబు, ఖదీర్, అఖిల్, ఖలీల్, షర్బుద్దీన్, వలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్

*నర్మెట, మార్చి 31 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని ముస్లిం సోదరులు ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను నిర్వహించుకున్నారు. ముప్పది రోజుల పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల అనంతరం సోమవారం ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అలై బలైలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జామియా మజీద్ అధ్యక్షుడు ఎండి.అలీముద్దీన్ తాజా మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.గౌస్ తబ్జిల్ ఇర్ఫాన్‌గౌస్, కురేసి, తాహిర పాషా, రఫీలల్లు రజాక్ ఫయాజ్ షబ్బీర్, జిలాని ఖాజామీయా, హైమద్ యాకుబ్, సలీం, షకిల్ సనావుల్లా, అబ్దుల్లా, సిరిగిరి నరసింహ, సులేమాన్ అలీ జుబేర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## హలో బిసి చలో ఢిల్లీ

*జనగామ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బిసి గర్జనకు సంఘం పెద్దలు బయలుదేరి వెళ్లారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన విషయం తెలిసిందే. అదే 42 శాతాన్ని పార్లమెంటులో ఆమోదించడం కోసం ఏప్రిల్ 2న తలపెట్టిన హలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమానికి జనగామ జిల్లా తరపున కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు దీగోజు నరసింహచారి, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబచారి, పెద్దలు బత్తోజు సిద్ధిరాములు, చెల్లోజు నవీన్‌చారి, రాజోజు భాస్కర్, మన్రోజు కరుణాకర్, ఆకునూరి అంజనేయులు, పోలోజు బన్నీ తరలివెళ్లారు. కార్యక్రమంలో మహిళ నాయకురాలు మద్దోజు గంగాభవాని దిగోజు శ్రీలక్ష్మీ తదితరులుఢిల్లీకి వెళ్ళినవారిలో ఉన్నారు.

## చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

*చిల్పూర్, మార్చి 31 ప్రభాతవార్త :*



చిన్ననాటి స్నేహితుడు ప్రమాదవశాత్తు మరణించడంతో అప్పటి స్నేహాభావంను మరువలేని చిన్ననాటి స్నేహితులు మృతుడు కుటుంబానికి ఆర్థికసాయం అందించి చేదోడు వాదోడుగా నిలిచారు. చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన కొయ్యడ నరేష్ గత వారం రోజుల క్రితం తాటిచెట్టు పైనుంచి జారిపడి మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు తరిగొప్పులలో నరేష్ 2005-06 పదవ తరగతికి చెందిన మిత్రబృందం తోటి స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు గాను ఒక్కటై నరేష్ కుమార్తె పేరుమీద రూ.75వేలు పోస్టాఫీసు ద్వారా సుకన్యసమృద్ధి యోజన అకౌంట్‌లో జమచేసి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన బుక్‌ను సోమవారం వారి కుటుంబానికి అందచేసి నరేష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సాంబరాజు నాగార్జున్, శ్రీకాంత్, సురేష్, రవి, కృష్ణ, సతీష్, అనూష, భవాని తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యంలో కవులే కీలకం

**- డా.పోరెడ్డి రంగయ్య**

*జనగామ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :*

కవిసమాజంలో నెలకొన్న సమస్యలపై కవులు తమ కవితల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను జాగృతం చేస్తూ, ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడం, ద్వారా సమస్యల సాధకులుగా మారాలని ప్రముఖ కవి పోరెడ్డి రంగయ్య అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) జనగామ శాఖ జిల్లా





కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో నిర్వహించిన సామాజిక కవి సమ్మేళనం కవి పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగయ్య మాట్లాడుతూ ఇలాంటి సామాజిక కవి సమ్మేళనాలు ఉపాధ్యాయ సంఘాలు పెట్టడం అభినందనీయమని, జనగామ గడ్డ కవిత్వాలకు, కవులకు పెట్టింది పేరని, అభ్యుదయ సాహిత్యం, జానపద సాహిత్యం, పౌరాణిక సాహిత్యాలు అనేకం ఈ ప్రాంత కవుల నుండి వచ్చాయన్నారు. టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను గుర్తించి, తమ కవితల ద్వారా ప్రజలలో, ప్రభుత్వాలలో ఆలోచనలు రేకెత్తించి, సమస్యలు సాధన అయ్యేలా కృషి చేయాలని, తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ కదిలించింది కవులు, కళాకారులు, సాహిత్యమన్నారు. ఈ సామాజిక సమ్మేళనంలో 42మంది కవులు వివిధ సామాజిక అంశాలను తీసుకుని చెప్పిన కవితలు ఆహుతులను అలరించి ఆలోచింపజేశాయి అన్నారు. కవి సమ్మేళనం అనంతరం కవితాగానం చేసిన 42 మందిని సత్కరించారు. కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా గుండె కనకయ్య, లక్ష్మణ్ గౌడ్ వ్యవహరించగా, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్, జిల్లా కార్యదర్శులు కృష్ణమూర్తి, శ్రీహరి, యాదవరెడ్డి, వివిధ మండలాల బాధ్యులు శ్రీనివాస్, వనం నర్సింహులు, రాజమల్లు నవీన్ దామోదర్‌రెడ్డి, కొలిపాక బాలయ్య, పానుగంటి రామ్మూర్తి ,సదానందం, శ్రీనివాస రావు, శేషుకుమార్, స్వరూప, ఉమాదేవి, మంజుల, రాజు, జైపాల్‌రెడ్డి, నిమ్మ రామ్‌రెడ్డి తదితర కవులు పాల్గొన్నారు.




# 12న వీర హనుమాన్ విజయయాత్ర

నర్సంపేట,మార్చి 31, ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా 12వ తేదీన వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, బజరంగ్ దళ్ కన్వీనర్ మేరుగు శోభన్ కుమార్ తెలిపారు. సోమవారం నర్సంపేటలోని శివాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కరపత్ర ఆవిష్కరణ చేసి వారు మాట్లాడుతూ శోభాయాత్ర ప్రారంభంలో వెయ్యి మందితో సామూహిక హనుమాన్



చాలీసా పారాయణం జరుగుతుందన్నారు. సాయంత్రం 3:30 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జగద్గురు శ్రీశ్రీశ్రీ డా.శ్రీకాంతేంద్ర స్వాములవారు శోభయాత్ర ప్రారంభిస్తారు. నర్సంపేట అయ్యప్ప స్వామి దేవాయం నుండి శోభాయాత్ర ప్రారంభమై సర్వపురం హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ హారతితో ముగుస్తుందన్నారు. హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్ర విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బల్విక్ ప్రముఖ్ భాషబోయిన వెంకటేష్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట సేవా ప్రముఖ్ డా.వీరన్న గోరక్ష ప్రముక్ గన్నోజు నాగార్జున, సురక్ష ప్రముఖ్ చరణ్ లీగల్ సెల్ కన్వీనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసి కండక్టర్

నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త



నర్సంపేట హనుమకొండ డ్యూటి చేస్తున్న ఒరుగంటి కొమ్మాలు అనే కండక్టర్ ఓ వ్యక్తి నర్సంపేటలో ఎక్కి వరంగల్‌లో దిగి వెళ్లిపోగా ఈ క్రమంలో ప్రయాణికుడు కొయ్యల ప్రవీణ్ 20వేల మొబైల్‌ను మరిచిపోయాడు. ఇది గమణించిన కండక్టర్ కొమ్మాలు డ్రైవర్ జీవన్ పాణి నిజాయితీగా సదరు వ్యక్తికి అందజేశారు. ఈ సందర్భంగా కండక్టర్, డ్రైవర్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ శ్రీనివాస్, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై వెలుగని వీది దీపాలు

చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త

ప్రధాన రహదారిపై వీది దీపాలు వెలుగక పోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్న దుస్థితి చెన్నారావుపేట మండల కేంద్రంలో నెలకొంది. చెన్నారావుపేట మీదుగా వెళుతున్న నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారి ఎక్కువ రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అంతేగాక ఇదే దారిపై తెల్లవారుజామున పలువురు పాదాచారులు వెళుతుంటారు. గత కొద్ది రోజులుగా రహదారిపై వీది దీపాలు లేకపోవడంతో చీకట్లు అలుముకున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికే కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉందంటున్నారు. దీనికి తోడు రాత్రి పూట వీది దీపాలు లేకపోవడంతో రాత్రిపూట బయటికి వెళ్లాలంటేనే వారు ఆందోళనకు గురువుతున్నారు. అలాగే మండల కేంద్రం నుండి అక్కల్‌చెడ గ్రామ శివారు. కట్టయ్యపల్లి మీదుగా వెళ్లే ఉప్పరపల్లి రోడ్డు ప్రధాని రహదారిలో సైతం వీది దీపాలు వెలుగడం లేదంటున్నారు. వీది దీపాలు లేక ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఆయా గ్రామ పంచాయతీలు కాని, సంబంధిత అధికారులు కాని స్పందించి వీది దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఆకారపు కృష్ణస్వామికి బయోగ్రఫీ మెమంటో అందించిన ఉద్యోగులు

నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త



మండంలోని గురిజాల గ్రామానికి చెందినా ఆర్టీసి మెకానిక్ ఉద్యోగి ఆకరపు కృష్ణస్వామి లలిత దంపతుల పదవీవిరమణ నర్సంపేట డిపోలో జరుగగా అదే గ్రామానికి చెందిన ఆర్టీసి ఉద్యోగుల బృందం అతనికి బయోగ్రఫీకి చెందిన మెమెంటోను డిపో మేనేజర్ కే.ప్రసూన లక్ష్మీతో కలిసి బహూమానంగా అందజేశారు. 27 సంవత్సరాల పాటు వృత్తిని దైవంగా భావించి చేసిన సేవలను ఆయన కొనియాడారు. గ్రామానికి చెందిన కక్కెర్ల రవీందర్‌గౌడ్, ఎడ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యుగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త



త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్(త్రైతశకం-47)లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన బాషలో అర్థం అయ్యే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఓంప్రకాష్ఆచారి, కిరణ్ఆచారి, రావణాచారి, విక్రమాచారి, పద్మ, అక్షయ, రోహిణిలు పాల్గొన్నారు.

## అలరించిన యక్షగాన కళాకారులు

నల్లబెల్లి, మార్చి 31, ప్రభాతవార్త



అంతరించి పోతున్న కులవృత్తులు, హరికథ యక్షగాన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ చిందు యక్షగాన కళాకారులు చేసిన నృత్యాలు నాటికలు, పలువురిని అలరించాయి. మండలంలోని నారక్కపేట గ్రామంలో పురగిరి క్షత్రీయ పెరుక సంఘం ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర వేడుకలతో పాటు సోమవారం నూతన ఒరవడి(కొత్తసాలు) సందర్భంగా చిందు యక్షగాన కళాకారులతో పల్లెసుద్దులు, పురాణ గాథలు, రామాయణ మహాభారతం లాంటి సుక్తులతో కూడిన కార్యక్రమాన్ని చేపట్టారు. చిందు యక్షగాన కళాకారులు చేసిన నృత్యాలు, నాటికలు, కథలు పలువురిని అలరించాయి. ఈ నేపథ్యంలో అంతరించిపోతున్న భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు సంబందించిన కళలపై కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. మన కళలు, మన సంస్కృతులను అంతరించి పోకుండా రాభోయే తరాలకు ఆస్తులుగా ఇవ్వాలని వారు కోరడంతో పాటు ఇలాంటి కళలను కాపాడుకునేందుకు అందరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షత్రీయ పెరుక సంఘం కుటుంబాలతో పాటు గ్రామస్తులు, వివిధ కులాలు, సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభబండిని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు

నెక్కొండ, మార్చి 31, ప్రభాతవార్త



మండలం లోని చంద్రుగొండ గ్రామంలో ఉగాధి పండుగ పెద్దమ్మతల్లి పండుగ సందర్భంగా చంద్రుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభబండిని ముఖ్య అతిథులుగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, బూరుగు నరేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, తమ్మిశెట్టి సాంబయ్య, బక్కి నరేష్, నర్సయ్య, సారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాల రాయుళ్ల అరెస్టు

నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త

విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు పట్టణంలోని సర్వాపురంలో సోమవారం పేకాల శిబిరంపై దాడిచేసి 11మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 8080 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోది చేసినట్లు తెలిపారు. ఈదాడిలో ఎస్ఐ రవికుమార్, అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు. కాగా పేకాట రాయుళ్ల వివరాలు తెలుపాల్సి ఉంది.



## విద్యుత్‌షాట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధం

నెక్కొండ, మార్చి 31, ప్రభాతవార్త



విద్యుత్‌సాట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన మండలంలోని అలంకానిపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మధ్యాహ్నం సమయంలో సుడిగాలి రావడంతో ఎల్‌టిలైన్, త్రిఫేస్ లైను గాలికి తాకి మంటలు చలరేగడంతో చిన్నాల ఐలయ్య అనే రైతు మొక్కజొన్న చేను పూర్తిగా దగ్ధమైందన్నారు. దీంతో రైతుకు రూ.1లక్ష30వేల పంట నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, మాజీ సర్పంచ్ మాదాసు రవి ప్రభుత్వాన్ని కోరారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, మార్చి 31, ప్రభాతవార్త



నెక్కొండ మండలం అమీన్‌పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు అనారోగ్యంతో బాధపడుతుండగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, బూరుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల శాఖ అధికారులపై మంత్రి ఆగ్రహం

*భూపాలపల్లి, మార్చి 31, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌరసరపరాల శాఖ అధికారుల తీరు పట్ల తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి హాజరయ్యారు. పట్టణంలోని రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన ప్రారంభోత్సవం చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు నామమాత్రంగా వ్యవహరించడం, కార్యక్రమం పట్ల అలసత్వం ప్రదర్శించడం పట్ల ఆగ్రహం గురైన మంత్రి ఆ శాఖకు చెందిన ఓ అధికారిని మందలించారు. జిల్లాలో పౌరసరఫరాల శాఖ తీరు అస్తవ్యస్తంగా ఉందని అధికారులు ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా పట్టణంలో జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి జిల్లాకు చెందిన ఓ అధికారి సైతం గైర్హాజరయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పౌరసరఫరాల శాఖ అధికారులు గత కొంతకాలంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నట్లు ఇప్పటికే సర్వత్ర ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలోని రైస్ మిల్లు యజమానులతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అంతే కాకుండా వారి వైఖరి మానకుండా మంత్రి పర్యటనను సైతం జిల్లా స్థాయి అధికారులు హాజరు కాకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నది.

## శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి ఎర్రబెల్లి విరాళం

*పర్వతగిరి, మర్చి 31, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలం వడ్లకొండలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణ ప్రతిష్ట ఏప్రిల్ 02 నుండి 04తేదిలలో ప్రారంభం కొరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆలయ నిర్మాణం కమిటీ మాజీ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్, మాజీ ఎంపిటిసి అత్తి రేవతికుమార్ ఆధ్వర్యంలో దేవాలయం ప్రతిష్ట ప్రారంభంనకు ఆహ్వానము పలుకుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సభ్యులకు రూ.50116 విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు, చందసాని సమ్మయ్య, కరిమిళ్ల దేవేందర్‌రావు, జుట్టుకొండ రమేష్, జుట్టుకొండ రాజు, దాడి లింగయ్య, కరిమిల్ల దుర్గారావు, జుట్టుకొండ చిన్న నర్సయ్య, బైరి ఎల్లయ్య, దాడి సదానందం, దాడి వినయ్, పొడిశెట్టి దేవేందర్, జుట్టుకొండ నాగయ్య, పంతంగి శంకర్, పోకల సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణ కమిటీ భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

*కోల్ బెల్ట్, మార్చి 31, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలో సోమవారం పదవీ విరమణ పొందుతున్న ఏరియా ఇంజనీర్ రామకృష్ణ రెడ్డికి ఏరియా అధికారులు ఘనంగా సన్మానించడం జరిగిందనీ ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. జిఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఏరియా ఇంజనీర్ రామకృష్ణ రెడ్డిని ఘనంగా సన్మానించారు. వారు సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీత రామకృష్ణ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు సంఘం అధ్యక్షులు వెంకట రామ రెడ్డి, ఏజెంట్ 1 గ్రూప్ వెంకటరమణ, ఏటీఎం జ్యోతి, కేటీకే ఓసీపీ 3 ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, డీజీఎం సివిల్ రవి కుమార్, ఏరియా రక్షణ అధికారి జి యల్. ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు.

## ఎన్నికల హామీని నెరవేర్చాలి

*భూపాలపల్లి, మార్చి 31, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని భూపాలపల్లిలో గౌరవ భూపాలపల్లి ఎంఎల్ఏ సత్యనారాయణ రావు అధ్యక్షతన ఐటి మరియు పరిశ్రమల శాఖా మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించి లబ్దిదారులకు సన్నబియ్యం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేషన్ డీలర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ మెంబర్లు మేనిఫెస్టో ఛైర్మెన్ గా ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రివర్యులు దుద్ధిల్ల శ్రీధర్ బాబుకు మెమొరాండం అందజేశారు. ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని 17200 రేషన్ డీలర్లకు నెలకు 5000 గౌరవ వేతనంతో పాటు కమిషన్ 300 కు పెంచుటకు చేస్తామని హామీ ఇచ్చినందున కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఇట్టి వినతికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ముఖ్యమంత్రితో మీకు ఇచ్చిన హామీల అమల గురించి చర్చించి వీలైనంత త్వరగా నెరవేరుస్తామని సభ ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీలర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ కార్మిక కుటుంబానికి ఘన సన్మానం

*కోల్ బెల్ట్, మార్చి 31, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 8వ గనిలో సోమవారం ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం పలు కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానం చేశారు. కేటీకే 8వ గనిలో కోల్ కట్టర్ గా పనిచేస్తున్న ఆరేల్లి లాలయ్య సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ భాను ప్రసాద్ సేఫ్టీ ఆఫీసర్ రాంబాబు ఉద్యోగ విరమణ చేసిన ఆ రెల్లి లాలయ్య భాగ్యలక్ష్మి ్మ దంపతులను పూలమాలవేసి శాలువా కప్పి బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణిలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి , ఐఎన్టియుసి నాయకులు ఎం విజేందర్,శంకర్, రాజేష్, కుడుదుల శంకర్ లతోపాటు తోటి కార్మికులు శాలువాలతో సన్మానం చేశారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీ.ఎస్సా.ర

*భూపాలపల్లి, మార్చి 31, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణం కేంద్రంలోని సి ఆర్ నగర్ లో గల ఈద్గాలో సోమవారం ముస్లిమ్ సోదరులు నమాజు కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై ముస్లిం సోదరులకు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, ఉపవాసం, దైవభక్తి, సమానత్వం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.ఈ పవిత్ర నెలలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో స్నేహసౌహార్దాలు మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు. రంజాన్ పర్వదినం అందరికీ ఆనందాన్ని, శాంతిని, సుఖశాంతులను కలిగించాలని ఆకాంక్షి స్తూ, ఈ సందర్భంగా ప్రజలంతా ఐక్యతా సౌభ్రాతృత్వంతో ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని, ప్రభుత్వ పథకాలను వారికి మరింత చేరువ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే కోరుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిమ్ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి

*పర్వతగిరి, మార్చి 31, ప్రభాతవార్త*

అక్రమంగా అరెస్టు చేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలనే ప్రయత్నాని అడ్డుకుంటున్న విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేయడం దుర్మార్గ చర్యని అన్నారు.

# ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

*పర్వతగిరి, మార్చి 31, ప్రభాతవార్త*



పర్వతగిరి మండల కేంద్రంలో రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. నెల రోజులు భక్తి, శ్రద్దలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరసోదరీ మణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. మాజీ ఇల్లా రైతు బందు కోఆర్డినేటర్ చింతపట్ల సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపిటిసిలు మాడుగుల రాజు, రాయపురం రమేష్, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చిదురు తిరుపతి, బిఆర్‌యస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి సదానందం, రంగు కుమార్, అర్షం కుమార్, బిఆర్ఎస్ యూత్ నాయకులు బొట్ల శ్రీకాంత్, పుల్లూరి రజినీకాంత్, చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

*మహబూబాబాద్ టౌన్,మార్చి31,ప్రభాతవార్త:*



ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఈ ఏప్రిల్ 8న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో సంబందిత గొడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసిలపై జరుగుతున్న దౌర్జన్యాలు, ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు ఖండించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో సహజసిద్దంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కంపెనీలకు కారుచౌకగా కట్టబెట్టేందుకు ఆదివాసిలను బలవంతంగా ఖాళీ చేయించి అక్కడి వనరులను కార్పోరేట్ శక్తులకు ఇవ్వడానికి కుట్ర చేస్తుందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి హిందుత్వ శక్తులు మరింత దూకుడుగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నాయని ప్రశ్నించే శక్తులను నిర్భందాలకు గురిచేస్తూ పలు రకాల తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుపాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 8న జరిగే మహాధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు, మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రజాస్వామికవాదులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఎన్‌డిఏ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హలావత్ లింగన్న, గుజ్జు దేవెందర్, సామ పాపయ్య, బట్టు చైతన్య, పర్వత కోటేష్, తెలబోయిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

*మహబూబాబాద్‌బ్యూరో,మార్చి31,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం మున్సిపాలిటి పరిధిలోని కొత్తబజార్‌లో ముస్లిం సొదరులందరు ఒక్కదగ్గరకు చేరుకొని ఈద్గా వద్ద సమూహంగా ప్రార్ధనలు చేశారు. మతపెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేటితో ముగుస్తున్నందున ప్రత్యేక పార్ధనలు చేశారు. బంధుమిత్రుల నడుమ సెమియా తదితర వంటకాలు చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు సయ్యాద్ అహ్మద్ రిజ్వి, ఇమామ్, సయ్యాద్ మౌలానా, ఎం.డి అసద్‌అలీఖాన్, ముస్లింలు ఖలీల్, ఇస్మాయిల్, అసద్, నయీం, నదీమ్‌అలీఖాన్, మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**-కిక్కిరిసిన ఈద్గాలు, మసీదులు**

**-ప్రార్ధనలో పాల్గొన్న ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,మార్చి31,ప్రభాతవార్త:*



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లిం సొదరులు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం రాత్రి ఆకాశంలో నెలవంక కనిపించడంతో నెలరోజుల పాటు నిష్టతో చేపట్టిన ఉపవాస దీక్షలను విరమించారు. చిన్నా పెద్ద, ధనిక, పేద తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్‌ముబారక్ చెప్పుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుండి ముస్లింలు తరలిరావడంతో ఈద్గాలు, మసీదులు ముస్లింలతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. మత పెద్ద మౌలానా బధి ఉజ్జామా అల్లా:హు చెప్పి వ్యాఖ్యలను బోధించారు. ఈ వేడుకల్లో రజబెల్లి, దస్తగిరి, అఫ్జల్, లతీఫ్, మక్సుద్, ఉస్సెన్, సత్తార్, ఖాధర్, యాకుబ్‌జాని, రంజాన్, ఉస్మాన్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

*కురవి,మార్చి31,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని రాజోలు గ్రామంలో 4 సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దామోర్, సంజీవరెడ్డి, గోవర్ధన్, గంగాధర్, కరీం, నాగన్న, కొమురయ్యగౌడ్, విష్ణువర్ధన్‌గౌడ్, కనకయ్య, వెంకటప్రసాద్, చిన్న, మల్లారెడ్డి, వీరభద్రం, వెంకటేశం, వెంకటేశం, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసరావు, రాములు, సైదులు, సొందు తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని విరమించుకోవాలి

**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్**

*మహబూబాబాద్ రూరల్,మార్చి31,ప్రభాతవార్త:*



హైద్రాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని తక్షణమే విరమించుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యతో పాటు జాతీయ సమైక్యతను పెంపొందించడానికి 1974లో ఏర్పాటు చేసిన సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400ఎకరాల ప్రభుత్వ భూములను వేలం వేయడాన్ని మానుకోవాలన్నారు. అట్టి భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులను అడ్డుకోవడం అనైతిక చర్య అన్నారు. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, యువజన సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడి ప్రభుత్వ విధానాలను అడ్డుకోవాలన్నారు. రాచకొండ ఉపేందర్, సోమ విష్ణువర్ధన్‌రెడ్డి, బిక్షపతి, లింగారెడ్డి, యాకయ్య, ప్రభాకర్, విద్యాసాగర్, గోవర్ధన్, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ధర్నాను జయప్రదం చేయండి

*గార్ల, మార్చి31 ప్రభాతవార్త:*



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో అమలుచేస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఈనెల8న హైదరా బాద్‌లోని ఇంధిరాపార్కు వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి ఆద్వర్యంలో తలపెట్టిన ప్రజాదర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మండల నాయకులు గౌని భద్రయ్య, కుషిని బాబురావు కోరారు. మండల పరిధి మద్దివంచ గ్రామంలో ధర్నాకు సంబందించి గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్‌కౌంటరుల పేరిట హత్యగావించి, స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. దేశంలో ప్రభుత్వరంగాలను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టారని, నేడు అటవి సంపదలను ఆదానికి కంపెనీలకు కట్టబెట్టడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండి ఆదివాసీలను గెంటివేయడానికే ఆపరేషన్ కగార్‌ను తీసుకొచ్చిందని ఆరోపించారు. కగార్ ఆపరేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టినాయకులు గౌనిమల్లేషం, వై.శ్రీనివాస్, కృష్ణయ్య, సిహెచ్ రాములు, శ్రీరాములు, పుల్లయ్య, మహేష్, తదితరులున్నారు.

## ముస్లిం సొదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పాక్స్ డైరెక్టర్

*బయ్యారం,మార్చి31,ప్రభాతవార్త:*



రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం బయ్యారం పాక్స్ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి బయ్యారం మండల ముస్లిం సొదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో మైనార్టీల అభివృద్ధికి విశేష కృషిచేస్తున్నామన్నారు. మత సామరస్యం, లౌకికవాద పాలనతోనే శాంతిభద్రతలు నెలకొంటాయన్నారు. అభివృద్ధికి సామాజిక ప్రశాంతత కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్‌చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ముస్లిం మతపెద్దలు షరీఫ్, మాజీ కోఆప్షన్ సభ్యులు బాబా, సుభాన్, సైదుబాబు, భాషా, కమల్, నాగుల్‌మీరా, పాషా తదితరులు పాల్గొన్నారు.

## నీరు లేక ఎండిపోతున్న పంటలు

**-ఆదుకోవాలంటూ రైతు ఉమేష్ వేడుకోలు**

*కురవి,మార్చి31,ప్రభాతవార్త:*

వేసవి సమిపించినందున నీరు అందక పంటపొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కురవి మండలంలో డిపిఎం 48ఎస్‌ఆర్‌ఎస్‌పి కెనాల్ ద్వారా నీరు వస్తున్నప్పటికీ పిల్లకాలువల్లో నీరు లేక శివారు పంటపొలాలు ఎండిపోతున్నాయని రైతు ఉమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే చొరవతో ఎస్‌ఆర్‌ఎస్‌పి ద్వారా నీరు విడుదలవుతున్నప్పటికీ పిల్లకాలువలను మరామత్తు చేయకపోవడంతో తన నాలుగు ఎకరాలు పొలం ఎండిపోయందని ఎస్సారెస్పి అధికారులు సరైన చొరవ తీసుకోకపోవడంతోనే పంటలు ఎండిపోయాయని ఆరోపించారు. ఇప్పటికైనా ఎస్సారెస్పి అధికారులు స్పందించి కాలువలను మరామత్తు చేయించి ఆదుకోవాలని కోరుతున్నారు.



# ఉగాది పురస్కార గ్రహీత వింజమూరి

తొర్రూరు,మార్చి 31, ప్రభాతవార్త

విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా తొర్రూరు వాసి,సామాజిక సేవకులు వింజమూరి సుధాకర్ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు.ఉగాదిని పురస్కరించుకొని తాజాగా రవీంద్రభారతిలో గ్లోబల్ ఏంజెల్ జై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.వివిధ విభాగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు సేవా స్రష్ట పేరిట ఉగాది పురస్కారాలను ప్రధానం చేశారు.వినియోగదారులకు వస్తు సేవల్లో తలెత్తే మోసాలపై చైతన్యం కల్పించడమే కాకుండా,బ్రాహ్మణ సమాజానికి,ఇతరులకు సేవలు అందిస్తున్న వింజమూరి సుధాకర్‌కు ఉగాది పురస్కారం వరించింది.ఈ పురస్కారాన్ని సహస్రావధాని,పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ



చేతుల మీదుగా హైదరాబాద్ శిల్పారామంలో సుధాకర్ అందుకున్నారు.బోప్పా మహిళా విభాగంనాయకురాలు, ప్రముఖ సామాజికవేత్త,సైకాలజిస్ట్ యమునా పాఠక్ సుధాకర్ ను అభినందించారు. ఆయన ప్రస్తుతం వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ గా,బ్రాహ్మణ అఫీషి యల్స్, ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఈ పురస్కారం తన బాధ్య తను పెంచిందని, రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ పురస్కారం దోహదపడుతుందని తెలిపారు.

## తొర్రూరు వార్త

## ఘనంగా రంజాన్ వేడుకలు

చిన్నగూడూరు,మార్చి31,ప్రభాతవార్త



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల ముస్లిం సోదరులు ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకొన ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు కలువగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయూబ్, ఖలీల్, మహ్మద్ జబ్బార్, రాంసింగ్, కొమరెల్లి తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతిక రంజాన్

తొర్రూరు,మార్చి 31,ప్రభాతవార్త



రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.పట్టణ కేంద్రంలోని ఈద్గాలో ఝాన్సీ రెడ్డి ముస్లింలతో పాటు కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను కుటుంబ సభ్యులు బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ముస్లింల ఉపవాస దీక్షలు,క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్ధనలు,పేదలకు చేసే దానధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.ఇస్లాం,శాంతి,ప్రేమ దయగుణాలను ప్రబోధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూస్తున్నారన్నారు.మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమరాజశేఖర్,నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,పెదగాని సోమయ్య, ఇట్టె శ్యాంసుందర్‌రెడ్డి,రామచంద్రయ్య,చెవిటి సధాకర్,మెరుగు మల్లేశం, తూనం శ్రావణ్ కుమార్,యాకూబ్ రెడ్డి,రవి,రమేష్,బాలకృష్ణ,లింగన్న గౌడ్, ముస్లిం సోదరులు అలీమ్,జలీల్,అమీర్,షాబీర్,చాంద్‌పాషా,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

నరసింహుల పేట,ప్రభాతవార్త




మండలంలో రంజాన్ వేడుకను ముస్లింలు ఘనంగా నిర్వహించారు రంజాన్ వేడుకలు సందర్భంగా నరసింహుల పేట కొమ్ములమంచ రామన్నగూడెం పడమటి గూడెం జయపురం గ్రామాలలో ఆయా మసీదులో కులమత మత పెద్ద ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 31

మండల కేంద్రానికి చెందిన సిపిఎం గ్రామ కార్యదర్శి ఆవుల వెంకన్న ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా సోమవారం వారి దశ దినకర్మ నిర్వహించగా వారి మిత్రులు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు అనంతరం 25,500 రూపాయలు ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పింగిలి శ్రీను, నరేందర్, ప్రభాకర్, సోమయ్య, రజినీ బ్రదర్స్, ప్రవీణ్,సాయిలు,శ్రీరామ్ చందర్, మధు,అశోక్ , యోగి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకువెళ్లాలి

### బిజెపి టీఆర్ఎస్ పార్టీలు ఒకటే

### ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

నర్సింహులపేట,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలు కార్యకర్తలు గడపగడపకు తీసుకువెళ్లాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జిలకర రమేష్ అధ్యక్షత నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్ర చాలా గొప్పదని గత 60 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి ప్రజల మన్నాల్ల పొందిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జై బాపు జై భీమ్ జై సం విదన్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన వెళ్లి కాంగ్రెస్ పార్టీ చరిత్ర పై ప్రచారం నిర్వహించాలని బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఒకటే విధానమని ఒక పార్టీ తెలంగాణ సాధించామని బిజెపి పార్టీ మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్నాయని ఇలాంటి పార్టీలు అధికారంలో ఉంటే రాబోయే తరాలకు ప్రజా సంక్షేమ పథకాలు కనుమరుగవుతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఏకే ఖాన్ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల శ్రీనివాస్ కడుదుల రామకృష్ణ ఐలయ్య చిర్ర సతీష్ అశోక్ రెడ్డి అనిల్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ ప్రార్థనలు

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 31



పవిత్ర రంజాన్ మాసం చివరి రోజైనా ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా మండల కేంద్రం నుండి మేచరాజు పల్లి వైపు వెళ్ళు ఊరు చివరన గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో సోమవారం ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు అనంతరం తమ పూర్వీకుల సమాధులకు పూలమాలలు వేసి నివాళులర్పించి దుఆలను సమర్పించి సేమియా పాయసం పంపిణీ చేశారు ముస్లిం మత పెద్దలు మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ధర్నాను విజయవంతం చేయాలి

తొర్రూరు,మార్చి 31,ప్రభాతవార్త



ఆపరేషన్ కగారును నిలిపివేయాలని ఏప్రిల్ 8న జరుగు ప్రజా ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉద్దుల లింగన్న యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామం లో మహాధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో ఆదివాసులపై ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని నక్సలైట్లపై భూటకపు ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలని వారి సంపద అయిన అడవిపై కార్పొరేట్ శక్తుల కన్ను పడి వారి కాళ్ళకింద ఉన్న 83 రకాల కనిజ సంపదను దోచుకోవడానికి వారికి అడ్డు వస్తున్న ఆదివాసులను వారికోసం పోరాడి ప్రశ్నించే నక్సలైట్లపై ఎన్‌కౌంటర్లు చేస్తూ హతమారుస్తున్నారని ఆరోపించారు.అంబాని,ఆదాని కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తూ హతమారుస్తున్నారని ఇటి చర్యలను వ్యతిరేకిస్తూ ప్రజలు ప్రజాస్వామిక వాదులు పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎల్లయ్య, సోమయ్య, నాగమ్మ, సోమక్క, దర్గయ్య, ఎసోబు, లక్ష్మి, నారాయణ, ఉప్పలమ్మ,మంగమ్మ,ఉపేంద్ర,కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : సిఐ

తొర్రూరు,మార్చి 31,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సిఐ గణేష్ అన్నారు.సోమవారం డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్,సైబర్ యోధుడు,చిర్ర సతీష్,ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన,నివారణ కోసం కృషి చేద్దాం అనే వాల్ పోస్టర్‌ను సిఐ గణేష్ చే గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిన కొద్ది ఆన్‌లైన్,సైబర్ మోసాలు పెరిగాయని ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఇట్టి మోసాల వల్ల అనేక మంది ఆర్థికంగా నష్టపోతున్నారని వీటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే నివారించడం సాధ్యం అవుతుందని తెలిపారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్‌కాల్స్ లిఫ్ట్ చేయకూడదని,అనుమానాస్పద లింక్స్ ఓపెన్ చేయవద్దని ఓటిపి అడిగితే చెప్పవద్దని పలు సూచనలు ఈ నేరాల వల్ల భారతదేశం సంవత్సరానికి వందల కోట్లు నష్టపోతుందని దీని నుండి బయటపడడానికి అవగాహన ఒక్కటే పరిష్కారమని తెలిపారు. ఎస్సైలు ఉపేందర్,రామ్‌జీ నాయక్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి గోటి తలంబ్రాల బియ్యం తయారీ

*గూడూరు, మార్చి 31, ప్రభాతవార్త*

శ్రీరామ నవమి సందర్భంగా ఈనెల 6న (ఏప్రిల్) గూడూరులో నిర్వహించనున్న సీతారాముల కళ్యాణోత్సవానికి కూడా గోటి తలంబ్రాల బియ్యం సిద్ధం చేస్తున్నారు. విశ్వావసునామ ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలను స్థానిక



శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలో సీతారామ కళ్యాణోత్సవాన్ని యాభయ్యేళ్లుగా అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న క్రమంలో ఈ సారి కూడా ఈ వేడుకలను కన్నుల పండుగగా జరిపేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా స్థానిక ధర్మజాగరణ సమితి, మహిళా సేవికా సమితి సంయుక్త ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన బియ్యాన్ని తలంబ్రాలకు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల భద్రాచల క్షేత్రానికి కూడా వీరి ఆధ్వర్యంలో ఇక్కడి నుండి గోటి తలంబ్రాల బియ్యం తరలించి స్వామి వారికి సమర్పించారు. కాగా గూడూరులో జరిగే కళ్యాణోత్సవానికి కూడా రెండు రోజులుగా గోటి తలంబ్రాల బియ్యం తయారీ ప్రక్రియ చేపట్టారు. పలువురు సాయంత్రం వేళ సేవికామణులు లక్ష్మీనారాయణస్వామి ఆలయానికి చేరుకొని రామనామ సంకీర్తన, రామాయణ ప్రవచనాల మధ్య ధాన్యం గోటితో ఒలుస్తూ తలంబ్రాల బియ్యం తయారు చేస్తున్నారు. సీతారామ కళ్యాణోత్సవం ముందు రోజు వరకు ఈ సేవ కొనసాగుతుందని సేవికామణులు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ దైవ కార్యంలో పాలు పంచుకోవాలని సేవికాసమితి ప్రతినిధి పింగిలి స్వరూప విజ్ఞప్తి చేసారు.

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై నిరసన

*గూడూరు, మార్చి 31, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై మండలానికి చెందిన ముస్లిం సోదరులు నిరసన వ్యక్తం చేసారు. ఈమేరకు రంజాన్ ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా గూడూరులోని ఈద్గా వద్ద నల్ల బ్యాడ్జీలు



ధరించి శాంతియుతంగా నిరసన తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముస్లింలను అణగదొక్కేందుకు అనేక రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. దేశంలో ఎన్నో రకాల సమస్యలున్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా ముస్లింల మీదనే తమ దృష్టి పెట్టారని విమర్శించారు. కేంద్రం అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్న సవరణ బిల్లు వల్ల వక్ఫ్ భూములు కోల్పోనుందన్నారు. ముస్లిమేతరులను వక్ఫ్‌బోర్డులో భాగస్వాములను చేసే ప్రయత్నం జరుగుతున్నదన్నారు. దేశంలో వివిధ కులాలకు చెందిన బోర్డులలో వేరే కులాల వారిని భాగస్వాములను చేస్తున్నారా అని ప్రశ్నించారు. వక్ఫ్‌బోర్డు సవరణ కొరకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలీం, ఖాదర్, కాసిం, యాకుబ్, ఖలీల్, ఇబ్రాహిం, హుసేన్, రహమాన్‌లతో పాటు పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

## నేడు గూడూరుకు మానుకోట ఎమ్మెల్యే

*గూడూరు, మార్చి 31, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఏప్రిల్ 1న గూడూరు మండలంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడూరులోని ప్రభుత్వ రేషన్ దుకాణంలో లాంఛనంగా ప్రారంభించనున్నారని, పార్టీ శ్రేణులందరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు

**SFI,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనంను అడ్డుకున్న పోలీసులు ,**

**మంద శ్రీకాంత్ SFI హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి,**

*మార్చి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను 400 ఎకరాలను వేలం వేసి ఇతర ప్రైవేట్ కార్పొరేటు కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యార్థులు మా భూములు మాకు కావాలనీ శాంతియుతంగా ధర్నాలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన అక్రమంగా లాటి చార్జి చేపిస్తూ



వారిని అరెస్టులు చేపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నడిచేది ప్రజా పాల? లేక ప్రైవేట్ కార్పొరేటు పాలనా ? అని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం అన్నారు. ఒక దిక్కు రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలొచ్చి ప్రభుత్వ యూనివర్సిటీల ను ధ్వంసం చేస్తుంటే ఇప్పుడున్న ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలను నాశనం చేసే విధంగా ఆలోచన చేస్తుందన్నారు. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న ప్రజల రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అని అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిగ నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ఇలాంటివి చేయకుండా ప్రభుత్వ ధనాన్ని ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు రేవంత్ రెడ్డి దోచిపెడుతున్నారు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ , భూముల అమ్మకం ఆలోచన మానుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి ఆ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలలో జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కన్నారావు, రాహుల్, అఖిల్, శీను, రాజ్ కుమార్, కళ్యాణ్ రామ్ పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి

**జెసిబి,బుల్డోజర్ లను వెంటనే వెనక్కి పంపించాలి**

**డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**

*మార్చి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

అక్రంగా అరెస్టు చేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నాడు హనుమకొండ లో చుంచు రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలనే ప్రయత్నాన్ని అడ్డుకుంటున్న విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేయడం దుర్మార్గ చర్యని అన్నారు. 400 ఎకరాల పర్యావణం అడవికి సంబంధించిన ఆనవాళ్ల లేకుండా చేయడానికి జెసిబి లను బుల్డోజర్ లను తీసుకురా వడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని గత రెండు శతాబ్దాలుగా కేంద్రీయ యూనివర్సిటీ భూములకు అనేక కారణాలు చూపిస్తూ ప్రభుత్వము అట్టి



భూములను ఆక్రమిస్తుందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల వేలం ప్రక్రియను ఆపాలన్నారు. జెసిబి లు బుల్డోజర్లను పోలీసు బలగాలను వెంటనే వెనుకకు రప్పించి అరెస్టయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల దురుసుగా మాట్లాడడం సరికాదని, ఒకవైపు ఫ్రెండ్లీ పోలీసు అంటూనే నిరసన తెలుపకుండా పూర్తిగా పోలీసు రాజ్యముగా మార్చారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం బయ టకు ప్రకట నలు ఒకలాగా చేస్తూ సెంటర్ యూనివర్సిటీ భూమిని పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పేందుకు అనునిత్యం పనిచేస్తుందని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల నుండి ప్రభుత్వము వెనుకకు తగ్గేవరకు విద్యార్థులు చేస్తున్న పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ప్రకటి చాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ విజ్ఞప్తి చేశారు.




## ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు గా భిక్షపతి

*గంగారం మార్చి 31(ప్రభాతవా*

గంగారం మండలం జంగలపల్లి గ్రామంలో సోమవారం ఎల్ హెచ్ పి ఎస్ గంగారం మండల కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తేజవత్ వాసు



నాయక్,జిల్లా అధ్యక్షుడు భోద రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు,గంగారం మండల అధ్యక్షుడు గా ఇస్లావత్ భిక్షపతి నాయక్,ప్రధానకార్యదర్శి, బుక్యా రవినాయక్,గౌరవ అధ్యక్షుడు బాణోత్ రవినాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ నాపై నమ్మకం తో అధ్యక్ష పదవి కి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ కమిటీకి ఎల్లవేళలా నావంతు సహాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో, భూక్య బాలు,మలోత్ యాకుబ్,మోహన్,గుగులోత్ బాలు,షేకు నాయక్,గణేష్,దరవత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## జంతర్‌మంతర్ ధర్నాకు తరలిరావాలి

*కేసముద్రం, మార్చి 31, ప్రభాతవార్త*

బిసి రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న ఢిల్లీలోని



జంతర్ మంతర్ వద్ద చేపడుతున్న ధర్నాకు బిసి సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దెత్తున తరలిరావాలని టిపిసిసి ఓబిసి విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్ విజ్ఞప్తి చేసారు. వివిధ రాష్ట్రాల నుండి బిసిలు తరలివెళుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి బిసిలు భారీ సంఖ్యలో ఢిల్లీకి చేరుకోవాలన్నారు. ఈ ధర్నాలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



పట్టణంలోని ద్వారకపేటలో గల మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ సత్యశారద సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పది పరీక్షలు బాగా రాసి పాస్ అవ్వాలని సూచించారు. పదవ తగతి పాస్ అయ్యాక విద్యార్థులు ఏ కోర్సు తీసుకుంటారు అనే దానిపై విద్యార్థులతో సంభాషించారు. పదవ తరగతి అనేది విద్యార్థిని విద్యార్థులకు బంగారు భవిష్యత్‌కి టర్నింగ్ పాయింట్ అని వారన్నారు. అనంతరం కిచెన్ స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేశారు. స్పోర్ట్స్ రూమ్ కిచెన్‌లు అస్తవ్యస్తంగా అపరిశుభ్రంగా ఉండటాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం శుభ్రంగా ఉండేలా చూడాలని హాస్టల్ వార్డెను ఆదేశించారు. ఈ సందర్శనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఎమ్మార్వో రాజేష్ తదితరులు వారి వెంట తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వశాఖలో ఉద్యోగాలు పొందిన ఉద్యోగస్తులకు ఘనసన్మానం

### -గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు తీర్మాణం

గార్ల, మార్చి31 (ప్రభాతవార్త):

మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో కేంద్ర, రాష్ట్ర వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు పొందిన ఉద్యోగస్తులకు సోమవారం గ్రామస్తులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సన్మానకార్యక్రమం ఏర్పాటు చేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు వ్యక్తలు మాట్లాడుతు గ్రామం నుండి పలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారు బీద, మధ్యతరగతికి చెందిన వారే కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి పేరును తీసుకవచ్చారని, గ్రామంలోని యువత కూడ వారిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత భవిష్యత్ కోసం కృషి చేసి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు పేరుప్రఖ్యాతులు తీసుక రావాలని సూచించారు. గ్రామంలోని పేద, మధ్యతరగతికి చెంది దళిత, గిరిజన సామాజిక వర్గానికి చెంది పట్టుదలతో ప్రభుత్వ వివిధ శాఖలలో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. గ్రామంలో విద్యార్థులు, పోటిపరీక్షలకు తర్ఫీదు పొందుతున్న యువత కోసం గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని అందుకు తీర్మానం చేశారు. ఏర్పాటు చేసే గ్రాంథాలయంలో పోటిపరీక్షలకు ఉపయోగపడే సంబంధిత పుస్తకాలు, దినపత్రికలు, వివిధ రకాల పుస్తకాలు ఏర్పాటు చేయాలని, అందుకు గ్రామంలోని ఉద్యోగులు, దాతలు, యువకులు మహిళలు, పెద్దలు, సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు వి.రాములు, లలితమ్మ, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, నరసింహ, మల్లేషం, తులశ్య, కొండయ్య, వీరన్న, వెంకన్న, నాగమణి, యువకులు కొండయ్య, రవి, నవీన్, శ్రీను, అనిల్, మహేందర్, సురేష్, భిక్షపతి, రాంబాబు, నరేష్, తదితరులున్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, మార్చి 31, (ప్రభాతవార్త)



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నెక్కొండ ఈద్గా మైదానంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈద్గా మైదానంలో నమాజ్‌లో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ అనేది నిస్వార్ధతకు ఉపవాసానికి ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి దయా కరుణలు నింపుతుంది. అన్ని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబంకు సన్న బియ్యం పంపిణీ !!!

### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

భూపాలపల్లి, మార్చి 31, (ప్రభాతవార్తా)



రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా భోజనం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ చౌకధరల దుకాణంలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డితో కలిసి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకం రాష్ట్ర ప్రజలకు కలిగించే ప్రయోజనాలను మంత్రి వివరించారు. పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద కుటుంబాలకు భారం తగ్గుతుందని తెలిపారు. రేషన్ కార్డులు పంపిణీ చేపట్టి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ రాములు, ఆర్డిఓ రవి, తహసీల్దార్ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -అర్హులందరు ధరఖాస్తు చేసుకునేలా చూడాలి

### -రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మహబూబాబాద్ బ్యూరో,మార్చి31,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పోలు పాల్గొనగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పథకం అమలుతో రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులందరు ధరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. 50వేల లోపు రుణానికి వందశాతం మాఫీ అని, లక్షలోపు రుణానికి 90శాతం మాఫీ అని, 2లక్షల వరకు 80శాతం మాఫీ అని, 2నుండి4లక్షల వరకు 70శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1.50లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో 2లక్షల లోపు ఆదాయం ఉండాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న పత్రాలను ఎంపిడివో, మున్సిపల్ కార్యాల యల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, జెడ్పిసీఈవో పురుషోత్తం, బిసి సంక్షేమ అధికారి నర్సింహస్వామి, మైనార్టీ అధికారి శ్రీనివాస్, ఎస్సి కార్పోరేషన్ ఈడి శ్రీనివాసరావు, ట్రైబల్ వెల్ఫేర్ దేశిరాంనాయక్, లీడ్‌బ్యాంకు మేనేజర్ మూర్తి, పరిశ్రమల శాఖ జిఎం శ్రీమన్నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారదతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమన్నారు. ఈ పథకాన్ని



1982లో అప్పటి ముఖ్యమంత్రి కిలో రూ.ఒక రూపాయి 9 పైసలతో ప్రారంభించారని, 1983లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 2 రూపాయలకు కేజి బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టగా అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ పథకం కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలో 2,59,148మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. కేవలం నియోజకవర్గంలో నెలకు 9కోట్ల 45లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. ఈ పథకంతో పాటు ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు కూడా నిర్మిస్తామన్నారు. నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు మంజూరి అయ్యాయని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి ఇప్పటికే ఇండ్ల నిర్మాణం ప్రారంభించామన్నారు. త్వరలో అన్ని గ్రామాలలో ఇల్లులేని నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తామని రాభోయే మూడేండ్ల కాలంలో ఇంటి స్థలం లేని వారిని గుర్తించి వారికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, నర్సంపేట సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.